
జూన్ 2005  Rs. 12 /-

చందమామ

జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి

G-man

JUNIOR CHANDAMAMA
is 25 issues old this month



Here's a special ANNIVERSARY offer!

Pay only Rs. 120
(for 12 issues) and
save Rs. 24



Go, grab
the discount!

Offer extended to June 30, 2005
on a request from our subscribers.
You can now avail of the concession for a GIFT Subscription

SUBSCRIPTION FOR JUNIOR CHANDAMAMA

☐ Please enrol me as a new subscriber for **Junior Chandamama** in English

☐ I am a subscriber(Subscription No: ....); I would like to take out a GIFT Subscription.

My name / My friend's name : ....

Home address : ....

.... PIN CODE : ....

I am enclosing DD / M.O. Receipt No. .... issued by ....

P. O. for Rs 120.00

ATTACH THIS LABEL ON THE FIRST COPY

Signature

This is a GIFT copy with love from ....

.... **Town / City** ....


చందమామ సంపుటి: 58 జూన్ 2005 సంచిక: 6



ఈ సంచికలో...

ఈ నెల విశేషాలు









SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal,
Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: 900
ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. 144.00
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్'కు పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

స్నేహ హస్తం!

సుఖసంతోషాలకు ఆధారం శాంతి. ఘర్షణలు లేని ప్రశాంత వాతావరణం ప్రగతికి తొలిమెట్టు. దేశాభ్యున్నతికి అంతరంగిక శాంతి భద్రతలు, ఇరుగు పొరుగు దేశాలతో మైత్రీ సంబంధాలు చాలా అవసరం.

ఎప్పుడూ శాంతిని కాంక్షిస్తూ, ఇరుగు పొరుగులతో స్నేహబంధాన్ని కోరుకుంటూన్న దేశం మనది. మనదేశంతో మైత్రీ సంబంధాలు పెంపొందించుకోవడానికి ప్రస్తుతం పాకిస్తాన్ ఆసక్తి కనబరుస్తోంది. ఇటీవల మనదేశానికి విచ్చేసిన పాకిస్తాన ప్రెసిడెంట్ ముషారఫ్ - ఉభయ దేశాలు శాశ్వతంగా మిత్రదేశాలుగా కొనసాగాలనీ; సరిహద్దులకు ఇరువైపులా ఉంటూన్న ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా ఈ స్నేహ బంధాన్ని మరింత పటిష్ఠం చేయవచ్చునీ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మరో పొరుగుదేశమైన చైనా, భారత్‌తో సుస్థిర శాంతి కోసం తన సంసిద్ధతను తెలియజేసింది. ఇతర ప్రపంచ దేశాలు కూడా మనదేశంతో సహా ఆసియా దేశాలతో మైత్రీ సంబంధాలు పెంపొందించుకోవడానికి ఆసక్తిని కనబరుస్తున్నాయి.

ప్రపంచదేశాలు మనదేశానికి స్నేహహస్తం అందించడం పట్ల ఆసక్తి కనబరచడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశం మనది. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలలో సైతం కానరాని సుస్థిరత మన దేశంలో నెలకొని ఉంది. ఆర్థికరంగంతో పాటు వివిధ రంగాలలో నిలకడగా అభివృద్ధిని సాధిస్తూ, ప్రపంచమే గుర్తించ తగ్గ గొప్ప శక్తిగా రూపొందే దిశగా వేగంగా పురోగమిస్తున్నది.

ఈ కాలఘట్టంలో సైతం కొన్ని విచ్ఛిన్నకరశక్తులు దేశ ఐక్యతకూ, సమగ్రతకూ భంగం కలిగించే రీతిలో ప్రవర్తించడం దురదృష్టకరం. అలాంటి విచ్ఛిన్నకరశక్తుల స్వార్థ పన్నాగాలకు బలికాకుండా యువతరం అప్రమత్తతతో, ఐకమత్యంగా ముందుకు సాగాలని దేశం ఆశిస్తున్నది!

సంపాదకుడు : **విశ్వం**


Visit us at : http://www.chandamama.org



పాఠకులకు కథల పోటీ (నవంబర్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!

రాజుగారి సత్కారం!



బందిపోటును పట్టి బంధించిన కాపిలా భటుడికి బంగారు ఉంగరాన్నీ, పసివాడి మెడలోని హారాన్ని దొంగిలిస్తున్నవాణ్ణి చూసి 'దొంగ దొంగ' అని కేకలు పెట్టిన ఉపాధ్యాయుడికి వజ్రాలహారాన్నీ బహూకరించిన రాజును చూసి, "ఎందుకింత వివక్ష పాటించారు?" అని ఒక సభికుడు అడిగాడు. దానికి రాజు ఇలా సమాధానం ఇచ్చాడు:

"అవును. వివక్ష పాటించిన మాట వాస్తవమే. దొంగలను బంధించడం, ప్రజలకు రక్షణ కల్పించడం కాపిలాభటుడి కర్తవ్యం. అది అతని ఉద్యోగధర్మం. అందుకే అతడు జీతభత్యాలు పుచ్చుకుంటున్నాడు. అయినా, కాపలా భటుడు చాకచక్యంతో పట్టి బంధించింది భయంకరుడైన బందిపోటును. అందుకే అతనికి బంగారు ఉంగరం బహూకరించాను.

ఇక ఉపాధ్యాయుడి విషయానికి వస్తే, ఆయన పదవీవిరమణ చేసినవాడు. అంటే ఆయన వయసు అరవై పైమాటే. ఎవడో పసివాడి కంఠహారం దొంగిలించడం చూడగానే వాడివల్ల తనకు ప్రమాదం కలగవచ్చని తెలిసి కూడా, ధైర్యంగా కేకలు వేసి పదిమందిని పిలిచి దొంగ పట్టుబడేలా చేశాడు. అంటే, ఎదుటివారికి హాని జరుగుతూంటే చూస్తూ వక్షనంగా ఊరుకోకుండా, దాన్ని ఎలాగైనా అడ్డుకోవాలనే ఆయన ధర్మబుద్ధి చాలా గొప్పది. కర్తవ్య నిర్వహణ చేసిన కాపిలా భటుడు గొప్పవాడు. నిజమే, అయితే కేవలం పరోపకార బుద్ధితో, తన శక్తికీ, వయసుకూ మించిన ధైర్యంతో దొంగను పట్టి ఇచ్చిన వృద్ధ ఉపాధ్యాయుడు అంతకన్నా గొప్పవాడు కదా? అందుకే ఆ ఆదర్శమూర్తిని వజ్రాలహారంతో సత్కరించాను."

ఎం.పి. అమృత, డాటరాఫ్ ఎమ్. ఎల్. కాంతారావు
6-9-7, జోస్యులవారి వీధి, నరసాపురం - 534 275.
ప.గో. జిల్లా (ఆం.ప్ర)



ఆ తోటలో ఎర్రగులాబి

విశాలదేశంలో సోమేశ్వరం అనే గ్రామం ఉంది. అక్కడి రైతులు వ్యవసాయంలో మరింత ఫలసాయం పొందుతున్నారు. వ్యాపారులు న్యాయంగా ఉంటూనే లాభాలార్జిస్తున్నారు. గ్రామస్థులందరూ సత్ప్రవర్తన అలవరుచుకుని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ సుఖంగా ఉంటున్నారు.

సోమేశ్వర గ్రామంలోని జనార్దన స్వామి ఆలయం ప్రసిద్ధికెక్కిన కారణంగా ఎక్కడెక్కడివారూ స్వామిని దర్శించుకోవాలని అక్కడకు వెళ్ళేవారు. క్రమంగా సోమేశ్వరుడి గొప్పతనం గురించి, ఆ దేశపు రాజు దేవనందుడిదాకా వెళ్ళింది. ఆయన మంత్రి గంగుభద్రుణ్ణి పిలిచి, “మంత్రివర్యా! అక్కడి జనార్దనుడి ఆలయం వెయ్యేళ్ళనాటిది. కానీ నాకు తెలిసీ పది సంవత్సరాల క్రితం వరకూ, ఆ గ్రామం ఇంత గొప్పగా లేదు. కాబట్టి అక్కడి వైభవానికి దేవుడి మహిమ కాకుండా, ఇంకేదో కారణముండాలని, నా అనుమానం. మీరేమంటారు?” అని అడిగాడు.

దానికి మంత్రి వెంటనే, “ప్రభూ! ఇలాంటి విషయాలు చారుల ద్వారా విచారించి ప్రయోజనముండదు. మనమే స్వయంగా మారువేషాల్లో, ఆ గ్రామంలో సంచరించి అసలు విషయం తెలుసుకుందాం,” అంటూ రాజుకు కర్తవ్యబోధ చేశాడు.

ఆ ప్రకారం రాజు, మంత్రి జ్యోతిష్కుల వేషాల్లో సోమేశ్వరం చేరుకున్నారు. అక్కడి వైభవం వారికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. వారు జోస్యం చెబుతామంటూ ఒక ఇంటికి వెళితే, ఆ గృహిణి, “అయ్యలారా! మీ ముఖంలో తేజస్సు చూస్తుంటే విద్యావంతులనిపిస్తున్నది. కానీ ఇలా జోస్యం చెప్పడం వల్ల, మీ విద్య వృథా అవుతుంది. ఎందుకంటే, మనిషి ఏమి సాధించాలన్నా కృషి చేయాలి. కృషికి అదృష్టం తోడైనప్పుడు ఫలితం బాగుంటుంది. అదృష్టమెలావున్నా, మనిషి సమర్థతకు తగిన కృషి మానకూడదు. ఫలితమెలాగున్నా, కృషి మానని మనిషికి జోస్యంతో పనేముంటుంది?” అన్నాడు.

జొన్నలగడ్డ రామలక్ష్మి



రాజు, ఆ గ హిస్థు వివేకానికి ఆశ్చర్యపిడి, ''జనార్దనస్వావి దయు వల్ల, వీ గ్రావు స్థిల సి ఖసింతోషాలకు లోటు లేదు . వూ వంటి వారిని వీ వంటివారే ఆదరించాలి; కాదన కూడదు ,'' అన్నాదు .


దీనికా గ హిస్థు నవ్వి, ''అయ్యూ ! దేవుడు వు నుకు జన్మనిచ్చాడు ; వు ంచి వసువు లిచ్చాడు . వు నిషీ అంతకువు ంచి ఆయు న వు ంచి ఆశించ కూడదంటాడు , వూ ఊరి రావు నాధం. ఆయు న వూ టలు వినడంవల్లనే, వూ గ్రావూ నికింత వైభవం పిట్టింది. పిదేళ్ళ క్రితం ఆయు నను వూ ఊరికి పింపిడవు , దేవుడు వూ వీ ద చూ పించిన దయు అని వే వు ంతా అను కుం టూ ంటాం. వీ రొక్కసారి ఆయు న్ను కలు సి కోండి. వీ విద్యకూ, సివు ర్థతకూ తగిన పిని ఏమిటో ఆయనే చెబుతాడు,'' అన్నాడు.

అప్పుడు రాజుకూ, వు ంత్రికీ, ఆ ఊరి వైభవానికి కారణం, రామనాథం సలహాలేనని తెలిసింది. వారు రావు నాధాన్ని కలు సి కు న్నారు. ఆయనవారు చెప్పింది విని, ''అయ్యు లారా! జ్యోతిషం గొప్ప శాస్త్రవే . కానీ దాన్ని వు ను షు ల భవిష్యత్తు చెప్పడానికి ఉపయో గించడంవల్ల నష్టాలెక్కువ; లాభం స్వల్పం. శాస్త్రాన్ని సరిగ్గా ఉపయోగిస్తే వాన, వరద, తు ఫాను , భూ కుపిం, కరు వుకాలాల గు రించి వు ందే తెలు సి కుని, తగిన జాగ్రత్తలు తీసు కోవచ్చు. జ్యోతిషాన్ని వీ రా ద ష్టితో అధ్యయు నం చేయు ండి,'' అన్నారు .

ఆ వెంటనే వారు తవు నిజరూ పాలు బయు టపెట్టారు . ఆయు నతో, ''వు హా వు భావా! రాజు ఎన్ని శాసినాలు చేసినా, నీవంటి పిండి తుల ప్రబోధాలే ప్రజలకు ఎక్కువ ప్రయోజ నాన్నిస్తాయి . వే వు నీ వద్దకు కొందరు మెరికల్లాంటి యువకుల్ని పంపుతాం. వారికి నీవు శిక్షణ ఇవ్వాలి. తర్వాత వారు , నీ సిలహా లకు గ్రావూ ల్లో ప్రచారం కల్పిస్తారు . ఆ విధంగా నీ పేరు చెప్పి, మన దేశం మరింత సి భి వు ద్ధి చెందు ంది,'' అన్నారు .

ఇందు కు రావు నాధం సిరేనన్నాడు . ఆ విధంగా ఆయు న ఆరు వూ సాల్లో ఇరవైవు ంది యు వకులకు శిక్షణ ఇచ్చాడు . వారు వివిధ గ్రామాలకూ వెళ్ళి, ఆయు నసిలహాలు ప్రచారం చేశారు . కానీ ఏడాది గడిచినా, ఆయా గ్రావూ ల్లో ఏ వూ ర్పూ కనబడలేదు . పైగా, ఏ గ్రావు స్థిలూ ఆ సిలహాలపిట్ల ఆసిక్తిని చూ పిలేదు .

ఇది రాజుకు ఆశ్చర్యాన్ని కలిగించింది. సోమేశ్వర గ్రామవైభవానికి దేవుడి మహిమే




కారణమూ అని కూడా ఆయ నకు అనుమా నం వచ్చింది. అయి తే, మ ంత్రి గంగ భద్రు డు ఆయ నతో, ''ప్రభూ! అది దేమడి మ హిమే అను కుంటే, మ నం ప్రజలకు చేయ గలదే లేదు . రామ నాథం మ హి మే అను కుంటే, ఆయ న నివాసిం చ రో గ్రామా నికి మా ర్చితే, ఆ విషయ ం బు జువౌతు ంది,'' అన్నాడు .

రాజుకీ సలహా నచ్చింది. ఆయ న రామ నాథాన్ని ఐలవరం అనే గ్రామ ంలో నివాసి మ ండవలసిందిగా కోరాడు . ఆ గ్రామ ంలో నాలు గేళ్ళుగా కర మ మావిలయ తాండవం చేస్తోంది. ప్రజలు మన్ను పి ట తింటూ , లేని పి ట పిస్తి లు ంటూ , ఎ ందు కొచ్చిందిరా అన్నట్లు బ్రతు కులీడు స్తున్నారు . రామ నాథం తన భార్య పీ నా ౦, పిల్లలు రాము , గీతలతో ఆ గ్రామ ం చేరు కున్నాడు .

గ్రామ స్థి లాయ న మ౫డేంద్రు కు శిథిలా వస్థిలో మన్న ఒక ఇంటిని ఇచ్చారు . ఆయ న అందు లో కొత్త జీవితం ప్రారంభించాడు . ఇంట్లో అందరూ సూ ర్యోదయా నికి మ ందే నిద్రలేచేవారు . పీ నా ౦ ఇల్లు చక్కదిద్దు కుంటే, ఆయ న పిల్లలకు కాబిమిచదు మా చెప్పి, ఊళ్ళోకి వెళ్ళేవాడు. ఒక్కొక్కరినే పలక రించి విశేషాలడిగి తెలు సు కుని, వారి వారి సమ స్యలకు తగిన పరిష్కారాలు సూ చించే వాడు . అయ న మా టల్లో ఎంతటి అద్భుత శక్తివున్నదో, నెలరోజులు తిరక్కుండానే ఊరివా రుతా ఆయ నవద్దకు సలహాలకోసం రాసాగారు.

రామనాథం వాళ్ళకు, ఊళ్ళో ఎక్కడెక్కడ తవ్వితే నీరు పడు తు ందో చెప్పాడు . తక్కువ నీటితో పండేపంటల గు రించి చెప్పాడు. పంటలు పండనప్పుడు, పట్నం వెళ్ళి తాత్కా లికంగా డబ్బు సంపాయి ంచేందు కు అవసర మైన వృత్తి విద్యల గురించి చెప్పాడు. పలు ఆరోగ్యసూత్రాలను వారికి వివరించి చెప్పి, ''ఈ భూ మ్మీద ఎడారు లు న్నాయి . అడు మా లు న్నాయి . మ ంచు పర్వతాలు న్నాయి . అన్ని ప్రాంతాల్లోనూ మ నుషు లు సు ఖజీవనం చేస్తున్నారు . ఇది తెలు సు కుంటే, మ నిషీ ప్రక తి బీభత్సాలకు భయ పడ్డం మా నేసి, ప్రక తి వనరు లను వా సి సంతోషించడం నేర్చుకుంటాడు ,'' అన్నాడు .

ఆరు మా సాలు తిరిగే సరికి పాడు పడి నట్లు ండే రామ నాథం ఇల్లు పచ్చదనంతో కళకళలాడింది. ఊరికి కూడా కొత్త కళ వచ్చింది. ఈ మార్పుకు కారణమైన రామ నాథానికి క తజ్ఞతగా ఏదైనా కాను క ఇవ్వాలని



అయితే, ఇంటి తోటకు ఎర్రగులాబీ లేకపోవడం పెద్దలోటు. మీరు నాకా మొక్క సంపాదించి ఇస్తే, మీ మేలు మరవను," అన్నది.

ఆ రోజు నుండీ గ్రామస్థులు ఎర్రగులాబీ మొక్క కోసం అన్వేషణ ప్రారంభించారు. గ్రామంలోనే కాక చుట్టుపక్కల గ్రామాల్లోనూ అది దొరకలేదు.

ఈలోగా ఐలవరం గ్రామం సాధించిన అభివృద్ధి గురించి రాజు దేవనందుడికి తెలిసింది. ఆయన మంత్రి గంగభద్రుడితో సంప్రదించి కబురంపగా, ఐలవరం నుంచి కొందరు గ్రామపెద్దలు రాజధానికి వచ్చారు. వాళ్ళు మంత్రి ప్రశ్నలకు సమాధానమిస్తూ, రామనాథం కారణంగా, గ్రామం బాగుపడిందని చెప్పారు.

గంగభద్రుడు వారితో, "ఇక రామనాథం లేకున్నా మీ గ్రామాభివృద్ధికి ఏలోటూ రాదు. మహారాజుగారు ఆయన్ను యోగవరం గ్రామానికి పంపాలనుకుంటున్నారు," అన్నాడు.

ఇది వింటూనే గ్రామస్థులు తమలో తాము చర్చించుకుని రాజుతో, "ప్రభూ! రామనాథం గృహిణి మీనా కోరగా ఎర్రగులాబీ మొక్క తెచ్చియిస్తామని చెప్పాము. అది ఇంతవరకూ మాకు లభ్యంకాలేదు. త్వరలోనే సాధించగలమని, మా ఆశ. కొంత గడువు మాకివ్వవలసిందిగా ప్రార్థన," అన్నారు.

రాజుకు వాళ్ళ కోరిక ఉచితమనిపించింది. అయితే ఆర్నెల్లు గడిచినా ఎర్రగులాబీ మొక్క దొరికినట్టు లేదు. ఈ విషయమై విచారిస్తూనే మహామంత్రి గంగభద్రుడు రాజుతో, "ప్రభూ! ఐలవరం గ్రామస్థులకు ఎర్ర

వారనుకున్నారు. అయితే, రామనాథం నవ్వి, "మీరందరూ నన్నెంతో గౌరవిస్తూ, నా సలహాలు పాటిస్తున్నారు. అంతకు మించిన కానుక మరేమీ లేదు," అన్నాడు.

అప్పుడు గ్రామస్థులు, ఆయన భార్య మీనాతో, "అమ్మా! పొడు బడ్డ ఇంట్లో కాపురం ప్రారంభించి, ఆ ఇంటిని స్వర్గతుల్యం చేశావు. కాబట్టి, నీ భర్త మా అందరికీ మేలు చేసే సలహాలివ్వగలిగాడు. ఒక విధంగా, ఈ ఊరి అసలు బాగుకు కారణం, నువ్వే. నీకోసం ఏదైనా తెచ్చి ఇవ్వాలని, మా కోరిక. ఏదైనా అడిగి, మా మనసులకు పూర్తి సంతోషం కలిగించు!" అని వేడుకున్నారు.

మీనా, "ఒకప్పుడు బీడులా ఉన్న ఇంటి పెరడు ఇప్పుడు పచ్చని మొక్కలతో, రంగురంగుల పూలతో కళకళలాడుతున్నది.

గులాబీ మొక్క దొరికినట్టులేదు. మనమే దాని కోసం ప్రియుత్నిద్దాం. సివుస్యి పిరిష్కార వక్షవు ంది,'' అన్నాడ్రు.

ఇంద్రు కు రాజు సిరేన్నాడ్ర. భటు ల ద్వారా ప్రియు త్నించగా, పొర్రుగ్రు దేశంలోని ఓ కుగ్రా మంలో దొరికిందో ఎర్రగులాబీ మొక్క.

ఒక శ్రు భదినాన దేవనంద్రు డ్రు, వు ంత్రితో సిహా ఐలవరం చేర్రు కున్నాడ్రు. అక్కడ విలు వైన కానుకలతో రామనాథాన్ని సత్కరించి, ఆ మొక్కను గ్రామస్థుల తరఫున తనేస్వయంగా అయు న కిచ్చి, ''నీ అర్ధాంగి కోరిక తీరింది. నీవిక యోగవరం తరలివెళ్ళి, ఆ గ్రామాని క్కూడా వే లు కలిగించాలి,'' అన్నాడ్రు.

ఆ వు ర్రు ాణం వీ నా ి కలు గజేపు కుని, ''ప్రిభూ! ఇక్కడ వూ ఇంటి తోటలో, ఈ మొక్కను నాటి బ్రతికించి, మొగ్గతొడిగించి, ఒక్కటంటే ఒక్క పిుష్పాపై యు గా చూ సీ వెళ్ళాలని, నా కోరిక,'' అన్నది.

ఈ వూ టలకు దేవనంద్రు డ్రు ఆశ్చర్యపిడి, ''అవ్మూ! ఈ గ్రావు ం విడిచి పేద్రు తూ దీన్ని క్కడ పాతడమెందుకు? నీతో యోగవరం తీసుకుని వెళ్ళు,'' అన్నాడు.

''ప్రభూ! ఈ మొక్కను నేనడిగింది, ఈ ఇంటి తోట కోసివే. వే వు న్నా లేకున్నా ఈ వ్ము క్క ఆ తోటలోనే మాడాలి,'' అన్నది వీ నా ి.

అప్రయత్నంగా రాజామొకూ, ఆ వెంటనే రావు నాథానికీ చేతు లు జోడించి నవు స్కి రించి, వీ నా ి తో, ''అవ్మూ! నాకిప్పుడ్ర వీ కుటు ంబం ప్రిత్యేకత అర్థమైంది. ఏ ఇంట్లో మాటే ఆ ఇల్లు తనదను కుని, ఏవు న్రు షు లతో వు సిలితే, ఆ వు న్రు షు లు తనవాళ్ళను కుని అంకితభావంతో క షిచేయు డంవల్లనే, వీ ప్రిబోధాలు సిత్ఫలితాలనిస్తున్నాయి. గొప్పి తనం ప్రిబోధాలలోనే మాటే శాస్త్రం చదివిన ప్రితివాడ్రూ వు హాత్ము డే అవ్వేవాడ్ర. ఉత్తవు ఫలితాలను వీ ర్రు వూ త్రవే సాధించగలర్రు. ఇక వీ దట వీ ర్రు నేను చెప్పానని కాక, వీ వీలు న్రు బట్టి సించరిస్తూ, వు నదేశ ప్రో్రు లను ప్రిభావితం చేయు వలసిందిగా వేడ్రు కుంటు న్నాను,'' అన్నాడ్రు.

ఆ తర్వాత రావు నాథం ప్రిబోధాలే కాక, అయు న కథ కూడా విశాలదేశ ప్రో్రు లను ప్రిభావితం చేయు గా, ఆ దేశం నిత్యకళ్యాణం పిచ్చతోరణాలతో కలకాలం వర్ధిల్లింది.



స్వర్గం - నరకం

ఒకానొక ముని ఒక శిథిలాలయం ముందున్న మంటపంలో కూర్చుని ధ్యాననిమగ్నుడై ఉండగా, అక్కడికి వచ్చిన ఒక సైనిక యోధుడు గుర్రందిగి ఆయన ఎదుట నిలబడ్డాడు. కొంతసేపటికి ముని కళ్ళు తెరవగానే యోధుడు ఆయనకు వినయంగా నమస్కరించి, ''కొన్నాళ్ళుగా నాకో సందేహం,'' అన్నాడు.

''ఏమిటి? అడుగు,'' అన్నట్టు మందహాసం చేశాడు ముని.

''మనవాళ్ళు చెప్పుకునే స్వర్గం, నరకం నిజంగానే ఉన్నాయా? ఉంటే అవి ఎక్కడ ఉన్నాయి?'' అని అడిగాడు యోధుడు.

''నువ్వెవరివి? ఏం చేస్తూంటావు నాయనా?'' అని అడిగాడు ముని.

''నేనీ దేశానికి సేనాధిపతిని!'' అన్నాడు యోధుడు గర్వంగా.

''నీలాంటి మూర్ఖుణ్ణి సేనాధిపతిని చేసిందెవరు?'' అన్నాడు ముని.

ఆ మాటకు భగ్గుమన్న సేనాధిపతి, పట్టరాని ఆవేశంతో కత్తి దూశాడు.

''ఇప్పుడే నీలో నరక ద్వారాలు తెరుచుకుంటున్నాయి,'' అన్నాడు ముని మందహాసంతో.


ఆ మాటతో సేనాధిపతి ఒక్క క్షణం వెనక్కు తగ్గి, కత్తిని ఒరలో వేసి, ''క్షమించండి, మునివర్యా!'' అన్నాడు చేతులు జోడిస్తూ.

''ఇదిగో ఇప్పుడే నీలో స్వర్గద్వారాలు తెరుచుకుంటున్నాయి. మనలో చెలరేగే క్రోధం, లోభం, మోహం మొదలైన దుర్గుణాలే నరకకూపాలు. మనకూ, మనతోటివారికీ సుఖసంతోషాలు సమకూర్చే శాంతి, కరుణ, దయ, ఓర్పు మొదలైన సద్గుణాలు వెల్లివిరిసే మనసే స్వర్గం. స్వర్గ నరకాలు మరెక్కడో లేవు. మన మనసుల్లోనే ఉన్నాయి!'' అన్నాడు ముని ప్రశాంత వదనంతో.

''తెలిసింది, మునివర్యా! కృతజ్ఞతలు!'' అంటూ మునికి మరొక్కసారి నమస్కరించి అక్కణ్ణించి సంతోషంగా బయలుదేరాడు సేనాధిపతి.

-(జెన కథ ఆధారంగా)





భల్లూక మాంత్రికుడు


20

[మంత్రదండం తీసుకుపోయిన బైరాగిశిష్యులు, దాని ప్రభావం తెలుసుకునేందుకు నిధులు కావాలని కోరుకుంటూ నేల మీద కొట్టగా, అక్కడ చిన్న సొరంగం ఏర్పడింది. లోపల ఏవో నిధులుండగలవన్న ఆశతో గురుబైరాగీ, వాళ్ళూ అందులోకి దిగారు. ఆ సమయంలో చెరువు దగ్గరకు వచ్చిన తలారి భల్లూకుడు, ఒక బోయవాణ్ణి చూసి, కోపంగా వాడి మీదికి బయలుదేరాడు. తరవాత-]

తలారి భల్లూకుడి భయంకరాకారాన్నీ, అతడి చేతిలో తళతళ మెరుస్తున్న గండ్ర గొడ్డలినీ చూసి, బోయవాడు నిలువెల్లా వణికిపోతూ, చేతులు జోడించి, ''అయ్యా, గత వారం రోజులుగా నేను అరణ్యంలో వింత మనుషుల్నీ, భయంకరుడైన ఒక రాక్షసుణ్ణి కూడా చూశాను. నేను మీరనే మాయామర్కటుణ్ణి చూడలేదు. నడికొప్పుతలతో, ఎర్ర బట్టలు కట్టినవాడొకడు, శంఖం ఊదుతూ, 'శిష్యా, మాయామర్కటా!' అంటూ పిలవటం మాత్రం విన్నాను,'' అన్నాడు.

బోయవాడు ఇలా చెప్పగానే, తలారి భల్లూకుడు ఎక్కడలేని ఆశ్చర్యంతో గండ్ర గొడ్డలి దించి, ''ఒరే, బోయా! నువ్వేదో చాలా ముఖ్యమైన సంగతులు చెపుతున్నట్టు నాకు అనుమానం కలుగుతున్నది. వాటివెనక ఉన్న రహస్యం ఏమిటో నా యజమాని కాళీవర్మ ప్రభువుకే తెలియాలి. పారిపోకు, నీకొచ్చిన ప్రాణభయం ఏమీ లేదు,'' అన్నాడు.

ఆటవికుడు కూడా ఆశ్చర్యపోతూ, ''తలారి భల్లూకయ్యా, ఈ బోయవాడు చెప్పింది నమ్మదగినమాటలేనా? ఒక మాంత్రికుడూ,



రాక్షసుడు ఉగ్రదండుడూ మన వెంటనే వున్నారు. అలాంటప్పుడు మరొక మాంత్రికుడూ, రాక్షసుడూ అరణ్యంలో తిరుగుతూ ఉండటం ఏమిటి?'' అన్నాడు.

''మన భల్లూక మాంత్రికుడికి పోటీగా మరొక మాంత్రికుడెవడైనా బయలుదేరాడేమో. సరే, బోయా! నువ్వనే దొంగ బైరాగులూ, భూ సొరంగం సంగతేమిటి?'' అని అడిగాడు తలారి భల్లూకుడు.

బోయవాడు అతణ్ణి గురు బైరాగీ, వాడి శిష్యులూ దిగిపోయిన సొరంగం దగ్గిరకు తీసుకుపోయి, మంత్రదండంతో వాళ్ళు చేసిన అద్భుతాలను గురించి చెప్పాడు.

ఆ మంత్రదండం భల్లూకమాంత్రికుడి నుంచి, మాయామర్కటుడు దొంగిలించుకుపోయినదే అని తలారి భల్లూకుడికి అర్థమైపోయింది.

తలారి భల్లూకుడు ఈ సంగతి కాళీవర్మ, భల్లూకమాంత్రికులకు చెప్పేందుకు బయలుదేరనున్నంతలో, కాళీవర్మ గుర్రం మీద అక్కడికి వచ్చి, ''భల్లూకా, ఈ ప్రాంతం మనం గుడారాలు నిర్మించేందుకు అనుకూలంగా వున్నట్టున్నదే!'' అన్నాడు.

తలారి భల్లూకుడు, కాళీవర్మను సమీపించి, ''కాళీవర్మ దొరా, గుడారాల మాట తరవాత. ముందు ఈ బోయవాణ్ణి అడిగి చూడండి. వీడు రెండు ఆశ్చర్యం కలిగించే విషయాలు చెబుతున్నాడు,'' అన్నాడు.

కాళీవర్మ ప్రశ్నించగా, బోయవాడు మరొకసారి తాను అరణ్యంలో చూసిన శంఖం ఊదేవాణ్ణి, రాక్షసుణ్ణి గురించీ; బైరాగీ, అతడి శిష్యులిద్దరూ మంత్రదండం మహిమతో భూమికి సొరంగం కొట్టి, అందులో దిగిపోయిన సంగతీ చెప్పాడు.

ఆ వెంటనే కాళీవర్మ, భూ సొరంగం ముఖద్వారం దగ్గిరకుపోయి, ఒకసారి లోపలికి తొంగి చూసి, జాగ్రత్తగా లోపలికి దిగాడు. అతడు అక్కడ వున్న మెట్లు దాటగానే, దూరంగా ఎక్కడో కనిపిస్తున్న చిన్న వెలుగూ, దానికోసం నడుస్తున్న మూడు నల్లని ఆకారాలూ అతడి కంటబడినై.

కాళీవర్మ వచ్చిన సొరంగమార్గం పైకి వచ్చి, తలారి భల్లూకుడితో, ''తలారి భల్లూకా! నీ ఆటవికయువకుణ్ణి ఇక్కడ కాపలా వుంచి, నువ్వు వెంటనే బయలుదేరిపోయి, మాంత్రిక గురువుకు ఇక్కడ విన్నదీ, చూసినదీ అంతా చెప్పు. నేను ఈలోపల సొరంగమార్గాన పోయి, పారిపోతున్న బైరా

గుల దగ్గిర ఉన్న మంత్రదండాన్ని తిరిగి సంపాదిస్తాను," అన్నాడు.

తలారి భల్లూకుడు బయలుదేరి నాలుగైదడుగులు వేసి ఆగి, "కాళీవర్మ ప్రభో! ఇప్పుడా బైరాగుల దగ్గిర ఉన్నది, భల్లూక మాంత్రికుడి మహిమ గల మంత్రదండం. ఆ సంగతి మరవకండి," అన్నాడు.

కాళీవర్మ కత్తి దూసి, సొరంగం కేసి తిరిగి, "భల్లూకా, నా దగ్గిర ఉన్న ఈ బంగారు పిడి గల కత్తి మహిత్తు మాటేమోగాని, శక్తిలో ఏ మంత్రదండానికీ తీసిపోదు," అన్నాడు.

మర్రిచెట్టు మీది నుంచి కిందికి దూకిన బోయవాడు దిక్కులు చూస్తూ, "అయ్యా ఇక నా దారిన నేను పోవచ్చా?" అని అడిగాడు.

తలారి భల్లూకుడి సేవకుడైన ఆటవికుడు వాణ్ణి సమీపించి, "ఒరే, నువ్వూ బోయవాడివి, నేను ఆటవికుణ్ణి. బతుకు తెరువు కోసం మనిద్దరం చెట్టూపుట్టా పట్టుకు తిరగవలసినవాళ్ళమే. అందువల్ల నువ్వూ, నాలాగే ఏ శక్తిమంతుణ్ణో ఆశ్రయించి, ఎందుకు బతక్కూడదు? చంద్రశిలా నగరం రాజు జితకేతుడు ఇంకా అట్టే కాలం సింహాసనం మీద ఉండడని, నా నమ్మకం. అప్పుడు గెలిచినవాళ్ళ పక్షాన వున్న మనకు, రాజాస్థానంలో మంచి నౌకరీలు దొరికే అవకాశం ఉన్నది," అన్నాడు.

బోయవాడు ఆశగా ఆటవికుడి కేసి చూస్తూ, "ఆటవికన్నయ్యా, నువ్వేదో చాలా చెప్పావు. బాగానే వున్నది. దుర్మార్గుడూ, చేతగానివాడూ అయిన ఈ జితకేతరాజును సింహాసనం మీది నుంచి దింపగలిగిన బలవంతుడెవరు?" అని అడిగాడు.



ఆటవికుడు అప్పుడే సొరంగమార్గంలోకి దిగిపోతున్న కాళీవర్మను చూపిస్తూ, "ఆయన చరు కాళీవర్మ. లోగడ రాజు జితకేతుడు ఆయన తల నరికించేందుకు ప్రయత్నించాడు. ఇప్పుడాయన, ఆ రాజు మీద పగ తీర్చుకోబోతున్నాడు," అన్నాడు.

బోయవాడు, "అన్నా, నేనూ, నీతో పాటే!" అంటూ ఎగిరి గంతేసి ఆటవికుణ్ణి కావిలించుకున్నాడు.

సొరంగమార్గం ప్రవేశించిన కాళీవర్మ, కొంతదూరం నడిచి, ముందు పోతున్న బైరాగులను హెచ్చరిస్తూ, "ఒరే, ఆగండి!" అంటూ కేకపెట్టాడు. ఆ కేక వింటూనే బైరాగులు వెనక్కు తిరిగి చూశారు. బైరాగి చిన్నశిష్యుడు గడగడలాడిపోతూ, "బైరాగి గురో! నిధులను కాపాడే యక్షుడు మన ప్రాణాలు తీయటానికి వస్తున్నాడు," అన్నాడు.



గురు బైరాగి కూడా ఒక క్షణంపాటు భయభ్రాంతుడైపోయి, కాళీవర్మకేసి పరీక్షగా చూసి, "ఒరే, శిష్యప్రశిష్యుల్లారా, మనం మరీ అంతగా భయపడవలసిన పనిలేదు. ఈ వస్తున్నవాడు యక్షుడిలా లేడు. యక్షులు పొట్టిగా ఉంటారనీ, కంఠస్వరం చాలా పీలగా ఉంటుందనీ, మా గురువు చెప్పగా విన్నాను. వీడు ఆజానుబాహుడు; కంఠస్వరం కంచుగంటలా మోగింది. మామూలు మనిషి. మన మంత్రదండంతో పరలోకయాత్ర కట్టిద్దాం," అన్నాడు.


గురు బైరాగి మాట పూర్తి చేసేంతలో కాళీవర్మ వేగంగా వాళ్ళను సమీపిస్తూ, "ఒరే, మీ సంగతంతా, నాకు తెలుసు. ఈ కత్తి, మీరు దొంగిలించిన మంత్రదండం కన్న శక్తిగలది! పరీక్షించి చూస్తారా?" అంటూ కత్తి ఝళిపించాడు. కత్తి తళతళలు చూస్తూనే బైరాగి శిష్యులిద్దరూ హడలెత్తిపోయి, "గురో! త్వరగా మంత్రం జపించి, వాణ్ణి భస్మం చెయ్యండి!" అన్నారు.

గురు బైరాగి ఒకపక్కన భయం కొద్దీ వడవడ వణికిపోతూ, మంత్రదండం ఎత్తి; ఏదో మంత్రం జపించాడు. అందువల్ల ఏ ప్రయోజనం కలగకపోగా, కాళీవర్మ అతణ్ణి సమీపించి, కత్తిని గుండెలకానిస్తూ, "ఒరే, బైరాగీ! ఆ మంత్రదండం, దాని మహిమనైన, నా ఒక్కడి మాటే వింటుంది. దాన్ని ఇస్తావా, గుండెల్లో కత్తిదించమంటావా?" అన్నాడు భీకరంగా.

గురు బైరాగి ఇవ్వటమా, మానటమా అని తటపటాయిస్తున్నంతలో, శిష్యులిద్దరూ ఏక కంఠంగా, "బైరాగి గురో, ఆ మంత్రదండం ఇచ్చెయ్యండి. దానికేమాత్రం మహత్తున్నా మనను కాపాడేది," అన్నారు.

"లెస్సపలికార్రా, శిష్యప్రశిష్యుల్లారా!" అంటూ గురు బైరాగి లేని గాంభీర్యం తెచ్చిపెట్టుకుని, కాళీవర్మకు మంత్రదండాన్ని ఇస్తూ, "వీరయువకుడా! నీ సాహస ప్రతాపాలకు మెచ్చాను. ఈ మంత్రదండాన్ని ఎత్తుకుపోయి, జితకేతరాజు దత్తాడబోతున్న పిల్లను పెళ్ళాడి, నూరేళ్ళపాటు హాయిగా చంద్రశిలా నగరాన్ని పాలించు. నా వాక్కుకు తిరుగు లేదు," అన్నాడు.

ఆ మాటలకు నవ్వుతూ, కాళీవర్మ మంత్రదండాన్ని తీసుకుని, ముందుకు వెళ్ళటమా లేక వెనక్కు తిరిగిపోవటమా అని ఆలోచిస్తున్నంతలో, గురు బైరాగి రహస్యం చెప్పుతున్నవాడిలా, "వీరయువకుడా! ఆ నిధుల్లో



కాస్తింతభాగం మాకూ ఇవ్వటం ధర్మం గదా?'' అన్నాడు.

గురు బైరాగి ఇలా అన్న తరవాత కాళీవర్మకు మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. అతడు బైరాగులకేసి ఓమారు పరీక్షగా చూసి, ''పాపం, మీరు ఈ సొరంగంలో ఏవో నిధులున్నవని ఆశపడి, ఇక్కడికి వచ్చినట్టున్నది. కాని, నా ఉద్దేశం ఈ సొరంగం రాజుగారి కోటలో నుంచి, అవసరం కలిగినప్పుడు శత్రువులకు దొరకకుండా పారిపోయేందుకు, ఇప్పటి రాజవంశంవాళ్ళు తవ్వించినదిలా కనబడుతున్నది. కాని, ఇక్కడేమైనా వెండి, బంగారాల్లాంటివి దొరికితే, వాటిని తీసుకుపోయేందుకు, మీకు అనుమతి ఇస్తాను. నాతోపాటు సొరంగమార్గం వెంట ముందుకు రాగలరా?'' అని అడిగాడు.

గురు బైరాగి, అమితానందపడిపోతూ, ''వీరయువకుడా! నీ మాట కాదనగలమా? ముందుండి దారితియ్య,'' అన్నాడు.

అందరూ కలిసి దూరంగా సన్నని వెలుగు పడుతున్న ప్రదేశానికేసి నిశ్శబ్దంగా నడిచారు. ఒకచోట సొరంగమార్గం అంతమైపోయి, పైనున్న రాతిపలక సందుల నుంచి, చిన్న వెలుగు కిందికి ప్రసరిస్తున్నది.

కాళీవర్మ, బైరాగులతో, ''మనం పైనున్న రాతిపలకను నిశ్శబ్దంగా పక్కకు నెట్టగలిగితే, ఆ తరవాత, రాజుగారి కోటలోని ఏ భాగంలో మనం వున్నామో తెలుసుకోవచ్చు. ఊ, ఒక పట్టు పట్టండి!'' అన్నాడు.

అందరూ కలిసి రాతిపలకను పక్కకు నెట్టారు. వెంటనే సొరంగమార్గం సూర్య కాంతితో మిలమిల్లాడింది. పైన రాతి పలకను కప్పివున్న కొన్ని పూలమొక్కలు చిన్న శబ్దంతో పక్కకు పడిపోయినై.

ముందుగా కాళీవర్మ పైకి వచ్చి, చుట్టూ ఓమారు కలయచూసి, తాము రాజుగారి ఉద్యానవనంలో ప్రవేశించినట్టు గ్రహించాడు. తరవాత అతడు సైగ చేయగానే బైరాగులందరూ సొరంగం నుంచి పైకి వస్తూనే, ''ఆహా, ఏమీ ఉద్యానవన సౌందర్యం! జితకేతు మహారాజుగారిది లాగున్నదే! అద్భుతం!'' అన్నారు.

కాళీవర్మ వాళ్ళను మెల్లిగా మాట్లాడమని హెచ్చరించి, ''మనం చాలా ప్రమాదకరమైన ప్రదేశానికి వచ్చాం. నాకు ప్రాణం మీద అంతగా తీపీలేదు. రాజభటులెవరైనా చూసి చుట్టుముట్టితే, ప్రాణాలుండగా వాళ్ళకు లొంగను. మీ సంగతేమిటి?'' అన్నాడు.

బైరాగి గురువు "మాకు ప్రాణాలంటే మహా తీపి గనకే గదా, చావలేక ఇలా ఏవో గాలి బతుకులు బతుకుతున్నాం! సొరంగంలో నిధి నిక్షేపాలు లేవని తెలిసిపోయింది. తమ అనుమతి అయితే, ఇక మా దారిన మేం పోతాం," అన్నాడు.

కాళీవర్మ, బైరాగులను అలాగే వెళ్ళమని చెప్పబోయేంతలో, సొరంగమార్గం వైపున వున్న చెట్ల వెనక నుంచి రాజు జితకేతు మా, మా ర్కటు డా ఏదో మాట్లాడుకుంటూ రావడం కనిపించింది. కాళీవర్మ చప్పున అక్కడ మున్న పై ల పొదల చాటుకు పోతూ, బైరాగులతో, "మీ కొచ్చిన ప్రాణభయం ఏమీ లేదు. మీరు వాళ్ళ కంటబడటం జరిగితే, పోయిన మంత్రదండం నగరంలోని ఏ సుబ్బిశెట్టి చేతిలోనో చూశామనీ, ఆ సంగతి చెప్పేందుకు వచ్చామనీ ఒక అబద్ధం ఆడేయండి," అన్నాడు.

కాళీవర్మ ఇలా మాట్లాడుతున్న సమయంలోనే, ఎక్కడో దూరాన్నుంచి శంఖనాదం వినిపించింది. ఆ మరుక్షణం మా మా మర్కటుడు చెట్టు కొమ్మ మీదికి కీచుమంటూ ఎగురుతూ, "జై తాంత్రికగురో! తమరు శంఖాన్ని పై రిస్తున్నది కోటలోపలి నుంచా, వెలపలి నుంచా?" అంటూ గట్టిగా కేక పెట్టాడు.


శంఖనాదం ఆగిపోయింది. మా మా మర్కటుడు కొమ్మ మీది నుంచి కిందికి గెంతబోతున్న తరుణంలో, వాడికి భయంతో దిక్కులు చూస్తున్న బైరాగులు ముగ్గురూ కనిపించారు.

మా మా మర్కటుడు పెద్దగా కీచుమంటూ అరిచి, "జితకేతు రాజా! ఇది తమ ఉద్యాన వనమా లేక బైరాగుల మఠమా? వెంటనే ఆ పై ల పొదల దగ్గిర మున్న బైరాగుల్ని పట్టి బంధించండి!" అంటూ కిందికి దూకాడు.

రాజు జితకేతు గట్టిగా చప్పట్లు చరిచి, రాజభటులను పిలుస్తూ, బైరాగులను చూపించి, "ఎవర్రా మీరు? ఎవరి అనుమతితో నా ఉద్యానం ప్రవేశించారు?" అన్నాడు కోపంగా.


గురుబైరాగి చేతులు పైకెత్తి, "మహారాజా, మంత్రదండం! ... సుబ్బిశెట్టి! ... మంత్రదండం! ... సుబ్బిశెట్టి!" అంటూ అదే మాటగా కేకలు పెట్టసాగాడు. -(ఇంకావుంది)





అపస్వర బ్రహ్మ

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టువద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజానవేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, నీ పట్టుదల చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతున్నది. నువ్వు సాధించదలచిన కార్యం అసాధ్యమని గ్రహించి, ఏదో ఒకనాడు నువ్వు తిరిగి దేశపాలకుడుగా రాణించగలవను కుంటున్నాను. శివశాస్త్రి అనే సంగీత విద్వాంసుడు; శిష్యులను చేర్చుకునే విషయంలో, నియమాన్ని సడలించనన్న పట్టుదలతో ఉన్నవాడు, చివరకు తన ఓటమి గుర్తించి, ఒక అనర్హుణ్ణి శిష్యుడిగా స్వీకరించాడు. ఆయన కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పసాగాడు:



శివశాస్త్రి గొప్ప సంగీత విద్వాంసుడు. ఆయనకు స్వరబ్రహ్మ అన్న బిరుదున్నది. సంగీతం ఎంత బాగా నేర్చినా, ఆయనకు శిష్యరికం చేయనిదే పరిపూర్ణత సిద్ధించదని అంటారు. కానీ శివశాస్త్రి అందరికీ సంగీతం నేర్పడు. తన వద్దకు వచ్చిన సంగీతకారులకు, ప్రతి ఏటా ఉగాది రోజున పరీక్ష పెట్టి, వారిలో ఒక్కణ్ణి మాత్రమే శిష్యుడిగా స్వీకరిస్తాడు.

అలా ఒక ఉగాదినాడు ముకుందుడు, గోవిందుడు ఆయన పరీక్షలో సమ ఉజ్జీలుగా నిలిచారు. శివశాస్త్రి వారితో, "నేను మీకు రెండు రోజుల తర్వాత మరో పరీక్ష పెడతాను," అన్నాడు.

గడువులోగా గురువును మెప్పించడానికి గోవిందుడు రోజంతా సాధన చేయసాగాడు. ముకుందుడు మాత్రం గురుపత్నిని కలుసుకుని, "అమ్మా! సంగీతం నేర్పడంతో పాటు, పార్వతీపరమేశ్వరులవంటి మీ దంపతుల్ని సేవించాలని నా కోరిక. పరీక్షలో గురువుగారి అనుగ్రహం పొందడానికి ఉపాయం చెప్పండి," అని వేడుకున్నాడు.

గురుపత్నికి అతడి మీద జాలి పుట్టి, "సమర్థతకే పెద్ద పీట వేసే మీ గురువుగారికి అడ్డదార్లు నచ్చవు. ఐతే సంగీతానికి శ్రావ్యమైన గొంతు ప్రధానం కదా! ఈ ఊళ్ళో సహదేవుడనే వైద్యుడి వద్ద మహత్తరమైన మందున్నది. అది సేవిస్తే గొంతు ఎంతో శ్రావ్యంగా మారిపోతుంది," అంటూ తనకు తెలిసిన ఉపాయం చెప్పింది.

ముకుందుడు, సహదేవుణ్ణి కలుసుకుని తన కోరిక చెప్పాడు. ఆయన కాసేపాలోచించి, "నా వద్ద ఉన్న ఆ మందు ద్రావక రూపంలో ఉంటుంది. వాద్యాన్ని శ్రుతి చేసినట్లు నీవు కొంచెంకొంచెంగా ఆ ద్రావకాన్ని చాలా జాగ్రత్తగా సేవించి గొంతును శ్రుతి చేసుకోవాలి. అవసరానికి మించి సేవించావో గొంతులో అపస్వరాలు పలుకుతాయి," అని హెచ్చరించాడు.

"గొంతును శ్రుతి చేయడం చాలా సులభం. మీ మందు ఖరీదెంతో చెప్పండి," అన్నాడు ముకుందుడు.

సహదేవుడు నవ్వి, "నేనిచ్చే ద్రావకాన్ని సేవించిన వారెందరో అపస్వరాలను సరిచేసుకోలేక సంగీతానికే స్వస్తి చెప్పారు. నీ గొంతును మందులతో కాక సాధనతో శ్రావ్యం చేసుకోవడం ఉత్తమం," అన్నాడు.

కానీ ముకుందుడా హితవు వినక, ఆయన కోరిన డబ్బిచ్చి ద్రావకం తీసుకు

న్నాడు. అది కొంచెం పుచ్చుకోగానే అతడి గొంతు మునుపెన్నడూ ఎరగనంత శ్రావ్యంగా మారిపోయింది. దాంతో మరిసారి అతడు మరి కొంత ద్రావకం పుచ్చుకుంటే గొంతు మరింత శ్రావ్యమైంది.


పోటీ రోజు వచ్చింది. ముందుగా గోవిందుడు ఓ పాటపాడి గురుమెప్పు పొందాడు. తర్వాత ముకుందుడు పాట అందుకున్నాడు. అతడి గొంతులో పెరిగిన శ్రావ్యతకు శివశాస్త్రి పరవశించి, "శభాష్! ఈరోజు నీ పాట వినడం, నా అదృష్టం," అన్నాడు.

ముకుందుడు మరింత ఉత్సాహంగా ఆలాపన ముగించి చరణంలోకి రాగానే అపస్వరాలు వచ్చాయి. అప్పుడు శివశాస్త్రి, అతణ్ణి పాట ఆపమని, "గొంతు శ్రావ్యంగా మారాలని, నీవు మహిమదేమిటి దగ్గర మందు తీసుకున్నావు. నీ గొంతు శ్రావ్యమైంది కానీ అది మోతాదు మించింది. ఆలాపనతో ఆగిపోతే నీ పాట వినసొంపుగానే ఉంటుంది. కానీ చరణాలు పాడేవో అపస్వరాలు తప్పవు. ఇక నీ సంగీతం మాట మరిచి ఇంటికి పోవచ్చు," అన్నాడు కోపంగా.

"గురువర్యా! నా తప్పును క్షమించి, నాకు తరుణోపాయం చెప్పండి," అంటూ ముకుందుడు, శివశాస్త్రి కాళ్ళ మీద పడ్డాడు.

శివశాస్త్రి అతణ్ణి లేవనెత్తి, "అనగనగ రాగం అతిశయిస్తుంది అంటారు కదా! నీవు గొంతెత్తి పాడుతూ నిరంతర సాధనచేస్తే, ఫలితముండొచ్చు," అన్నాడు.

ముకుందుడు నీరసంగా తన ఊరు చేరుకున్నాడు. అక్కడ గొంతెత్తి సాధన చేయ




బోతే, ఊరివాళ్ళు గొడవ పెట్టారు. ముకుందుడు ఊరు మారాడు. అయినా అక్కడి వాళ్ళు, "నీ అపస్వరాలను భరించలేం. మరేదైనా ఊరికి వెళ్ళి ప్రయత్నించు," అన్నారు.

ఇకలాభం లేదని ముకుందుడు ఓ అడవిలో ప్రవేశించి, ఓ చెట్టు కింద చతికిలబడి సంగీత సాధన ప్రారంభించాడు. కొంతసేపటికి, తన అపస్వరాలు తనే భరించలేకపోయిన ముకుందుడు పాట ఆపేసి ఉస్సురని నిట్టూర్చాడు.

ఆ మరుక్షణం, "ఏయ్! పాటెందుకు ఆపేశావ్? ఇంకా పాడు," అన్న మాటలు వినిపించాయి. ముకుందుడు ఉలిక్కిపడి, "ఎవరూ?" అన్నాడు.

అందుకు సమాధానంగా చెట్టు మీద నుంచి ఓ పిశాచం కిందికి దూకింది. అది



భయు ంతో వణికిపొతు న్న అతడి వంక ఆప్యా యంగా చూసి, ''భయపడకు! ఈ చెట్టు వీు ద నాతో పాటు ఇంకో వుూ డు పీశాచాలు నివసీస్తి న్నాయి . అందర్లోకీ నేనే పేద్ద. వూ కు బోలెడు అద్భుత శక్తులు న్నాయి . నువ్వా ఆగకుండా పొడతానంటే శ్రద్ధగా పాట వింటాం,'' అన్నది.

దానితో ధైర్యం తెచ్చుకున్న వు కుంధు డు , ''నేను పాడేదాకా వీు కు పాట గు రించే తెలియు క పొవడం ఆశ్చర్యం,'' అన్నాడు .

''పాట గు రించి వూ కు బాగా తెలు సు . ఒకప్పుడు వేుం వు నుషు ల రూ పాల్లో నగరాల్లో తిరిగేవాళ్ళం. పాట కచ్చేరీల్లో అందరూ అపిస్వరాలు పిలికించేవాళ్ళే. వీు వు నుషు ల వు ధ్య శివశాస్త్రి అని ఒకడు న్నాడు . ఆయు న సింగీతాన్ని పాడు చేస్తి న్నాడు . ఇన్నాళ్ళకు వూ అద ష్టం కొద్దీ నీ పాటవిన్నాం,'' అన్నది పేద్ద పీశాచం.


అప్పిట్నించీ వు కుంధు డి నిరంతర సింగీత సాధన అడవిలో నాలు గు పీశాచాల వు ందు నిర్విఘ్నంగా సాగింది. క్రవు ంగా తన గొంతు లో పిలికే అపిస్వరాలు అతడికి ఇంపిుగా కనిపీంచాయి . అతడికి వు నుషు ల మధ్యకు వెళ్ళి, శివశాస్త్రికి పోటీగా తన సంగీ తాన్ని ప్రిచారం చేయూ లనిపీంచింది.

ఇది తెలిసిన పిశాచాలు, అతడి వెంట వు నుషు ల రూ పాల్లో వస్తాు న్నాయి . అందు కు వు కుంధు డు కాసపాలోచించి, ''వు నుషు ల అభిరు చు లు వూ రాలంటే, వారికి వు న సింగీతాన్ని కొంతకాలం పాటు బలవంతంగా వినిపీంచాలి. వింతలు చూ పీం చాలి. అంధు కు డబ్బు బాగా ఖర్చుకావచ్చు,'' అన్నాడు .

దానికి పేద్ద పీశాచం ఉత్సాహింగా, ''ఓహ, ఇంతేనా! నీకెంత డబ్బు కావాలో చెప్పు, ఇస్తాం. ఎలాంటి వింతవస్తువు లు కావాలో అడు గు , తెస్తాం!'' అన్నది.

ఈ జవాబు వు కుంధు డికి చాలా ఆనుదం కలిగించింది. అతడు వు నుషు లరూ పాలు ధరించిన పిశాచాలను వెంట బెట్టుకుని, ఓ నగరంలో ప్రవేశించి, నగరపాలకుడైన ప్రమో ధు ణ్ణి కలు సు కున్నాడు . అట్టహాసింగా తన వద్దకు వచ్చిన ముకుందుడికి, ప్రవో ధు డు రాజవు ర్యాదలు చేశాడు .

వు కుంధు డు అయు నతో, ''ఈ సి ష్టిలో వ్యర్థమైనది లేదు. అది పిపీలికాది బ్రహ్మ పిర్యంతం సివు స్తి జీవుూలకూ వర్తించి నట్లే,



అన్ని స్వరాలకూ వర్తిస్తుంది. ఇంత కాలం జనం స్వరబ్రహ్మ శివశాస్త్రి సంప్రదాయం పాటిస్తూ, సంగీతమంటే సప్తస్వరాలే అనుకుంటున్నారు. నేను అపస్వరబ్రహ్మను. అపస్వరాలతో అద్భుత సంగీతం వినిపించగలను. మీరు కోరినంత డబ్బిస్తాను. నా గురించి గొప్పగా ప్రచారం చేయించండి,'' అని చెప్పాడు.

డబ్బుకు ఆశపడి ప్రముఖులు, అపస్వరబ్రహ్మ గురించి పెద్దగా ప్రచారం చేయించారు. అతడి తొలిప్రదర్శనకు జనం విరగబడి వచ్చారు. ముకుందుడి అపస్వరాల గొంతుతో కలిసిన పిశాచాల కఠోర ధ్వని వినడానికి తమాషాగా ఉన్నది. వేదికపై పిశాచాలు ప్రేక్షకుల నాకర్షించే విధంగా మాయాజాలాలు కూడా సృష్టించారు.

ఆ ప్రదర్శన చాలా మందికి నచ్చింది. నచ్చనివారు కూడా మార్పు మంచిదే అన్నారు. వరుసగా ఒకటి తర్వాత ఒకటి ప్రదర్శనలిస్తుంటే, క్రమంగా జనం దీనికి అలవాటుపడి, అపస్వరబ్రహ్మ సంగీతాన్నే అభిమానిస్తూ, స్వరబ్రహ్మ సంప్రదాయమంటే చిరాకుపడసాగారు. దేశరాజు ముకుందుణ్ణి ఘనంగా సన్మానించి అపస్వరబ్రహ్మ అన్న బిరుదును స్థిరంచేశాడు.

ఆ సందర్భంలో కొందరు, ''అపస్వరాలతో జనాకర్షణీయమైన సంగీతాన్ని సృష్టించవచ్చునని తమకెలా స్ఫురించిందో తెలుసుకోవాలని ఉన్నది,'' అని ముకుందుణ్ణి అడిగారు.

వారికి పూర్తి నిజం చెబితే అపహాస్యం పాలవుతానని భయపడిన ముకుందుడు, ''ఈ రోజు నేనింతవాణ్ణి కావడానికి కారణం స్వరబ్రహ్మ శివశాస్త్రి, సహదేవుడనే వైద్యుడు. ఇంతకు మించి నేనేమీ చెప్పలేను,'' అని నర్మగర్భంగా చెప్పి తప్పించుకున్నాడు.

ఈ పరిస్థితుల్లో, ఒకనాడు శివశాస్త్రి శిష్యుడు గోవిందుడు, ముకుందుణ్ణి వెతుక్కుంటూ వచ్చి, ''ముకుందా! ఇంతకాలానికి నీ అదృష్టం పండింది. గురువుగారు నీకు సంగీత శిక్షణ ఇవ్వదలిచారు. ఆ సంగతి చెప్పి నిన్ను వెంటబెట్టుకురమ్మన్నారు,'' అని చెప్పాడు.

ఆ మాట వింటూనే ముకుందుడు సంభ్రమాశ్చర్యాలతో, ''అహా, ఏ దేవతలో కరుణించారు, గోవిందా! పద, పద,'' అంటూ అప్పటికప్పుడు బయల్దేరాడు.

ఇది చూసి మానవరూపాల్లో ఉన్న పిశాచాలు, ''ఓయ్, ముకుందా, జాగ్రత్త! నీ

గొంతు పూర్చేస్తాం. దేశదేశాల నీకున్న అపిస్వరబ్రహ్మ అన్న ఘనకీర్తిని తుడిచిపెట్టేస్తాం,'' అని అరవసాగిన్రై.

ఇదిచూసీ, గోవింధు డు ఆశ్చర్యపొతు న్నంతలో వు కుంధు డు, అతడి చేర్కు పిట్టు కుని, ''గోవిందా! ఇదంతా ఒక విచిత్ర కథ,'' అంటూ వు ంధు ండి దారితీశాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, ''రాజా, ముకుంధు డు తన అపిస్వరాల సింగీతంతోనే చాలా మందిని మెప్పించి పేరు ప్రఖ్యాతులు సంపాల్కు ంచు కున్నాడు. అలాంటి వాడు పీశాచాలు గొంతు పూర్చేస్తాం అని బాదిరిస్తున్నా లెక్క చేయు కుండా శివశాస్త్రి దగ్గరకు ఎంధు కు బయు ల్దేరాడు? ఇక, శివశాస్త్రి విషియా నికొస్తే – వు కుంధు ణ్ణి సింగీతం పూ ట వు రిచి ఇంటికి పోవు మ్మన్నవాడు, తిరిగి సింగీత విద్య నేర్పు తాను రవు మ్మనడులో ఆంతర్యవే వు టి? వు కుంధు డిబుర్ర ప్రిఖ్యాతు లు ఆయు నలో ఏమైనా ఓర్వలేనితనానికి కారణమైనవా? ఈ సిందేహాలకు సివూ ధానం తెలిసీ కూడా చెప్పక పోయావో, నీ తల పగిలిపోతుంది,'' అన్నాడు.

దానికి విక్రవూ ర్కుడు, ''వు కుంధు డు సింగీత విద్య నేర్వాలన్న అభిలాషి కలవాడు. ఆ ప్రయత్నంలో మొదట విఫలుడై, అనుకోకుండా పీశాచాల బారిన పిడి అపిస్వరబ్రహ్మ అయ్యా్యడు. అతడు ప్రిజలను ఆకట్టు కోవడానికి కారణం కేవలం సింగీతం పూ త్రవే కాదు. పీశాచాలు చూ్బు పూ యూ జాలం. అలాంటివాడికి వు ంచి సింగీతం నేర్చు కునే అవకాశం వచ్చే సిరికి, స్వరబ్రహ్మ శివశాస్త్రి దగ్గరకు సింతోషింగా బయు ల్దేరాడు. పొతే, పీశాచాలు గొంతు పూర్చేస్తావు ంటే లెక్క చేయు కబోవటానికి కారణం – ఇప్పుడు న్న అపిస్వరాలు పొర్కు, సి స్వరాలు తిరిగిరాగల వనేగదా అర్థం! శివశాస్త్రి, వు కుంధు డికి సింగీత విద్య నేర్పు తాను రవు మ్మనడానికి కారణం–అతడు తన అపిస్వరాలతో శాస్త్రీయు సింగీతానికి భ్రష్ఠు పిట్టించకుండా కాపాడేంధు కే తప్పి, ఓర్వలేనితనం కాదు,'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా వక్షనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : ''వసు ంధర'' రచన]





గుర్రాలపై తపాలా రవాణా



మనదేశంలో తపాలా సేవలు ప్రారంభమైన పద్దెనిమిదవ శతాబ్దారంభంలో ఉత్తరాలను, గుర్రాల మీదా, కాలి నడకనా ఒకచోటి నుంచి మరొక చోటికి చేరవేసేవారు. ఆరంభంలో రాచ కుటుంబాలకూ, ఆ తరవాత బ్రిటిష్ పాలకులకూ చెందిన అశ్వికులు నాలుగు మైళ్ళ దూరం ప్రయాణం చేసేవారు. అక్కడ బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న మరో అశ్వికుడికి ఉత్తరాల సంచీని అందజేసేవారు. అదేవిధంగా పరుగులాంటి కాలినడకన వెళ్లేవారికి రెండు స్థానాల మధ్య దూరం మూడు మైళ్ళు ఉండేది. ఉత్తరాల సంచీతో పరిగెత్తేవారు, చేతిలో గంటలు అమర్చిన పొడవాటి దుడ్డుకర్రతో నేలను తాటిస్తూ వెళ్ళేవారు. గంటల నుంచి వెలువడే శబ్దం-బందిపోట్లకూ, జంతువులకూ హెచ్చరికగా ఉండేది.

ఆహోం నుంచి అస్సాం

భారత బర్మా (ఈనాటి మయన్మార్) సరిహద్దుల్లో ఉన్న పోంగ్‌లో షాన్ గిరిజన తెగకు చెందిన ఆహోమ్‌లు నివసిస్తుండేవారు. పదమూడవ శతాబ్దంలో వాళ్ళు పట్కాయ్ కొండల గుండా భారతదేశంలో ప్రవేశించి, అక్కడున్న స్థానిక పాలకులను లోబరచుకుని బ్రహ్మపుత్ర లోయకు పాలకులయ్యారు. ఈ ప్రాంతాన్ని షామ్ అని పిలవసాగారు. దాన్నే బర్మా భాషలో ఆషామ్ అనీ, ఆహోం అనీ పిలిచేవారు. ఈ ప్రాంతాన్ని అంతకు పూర్వం కామరూప ప్రదేశమని చెప్పేవారు. ఆహోంలు హిందూ సంప్రదాయాన్ని అనుసరించి దేవాలయాలను నిర్మించారు. శిబసాగర్ వాళ్ళ రాజధాని.




బానిసవాడి భవిష్యవాణి!

అంకాయుఖ అనే పేద్ద వు నిషి చాలా సాహిసా పేతమైన జీవితం గడిపాడు. ఓడను నడిపే నావికుల నాయకుడిగా ఎన్నో క్లిష్టమైన పనులను సులభంగా నెరవేర్చాడు. పిదవీ విరవు ణ చేసీ ఒక చిన్న కొండ వీ ద అందవైన భవనాన్ని నిర్మించు కున్నాడు. దాని చు ట్నూ పై లతోటలూ, పిళ్ళ తోటలూ పేంచడానికి నౌకర్లను నియు వు ంచు కుని సు ఖంగా జీవించసాగాడు.


"నాయు నా, భగవంతు డు నీకు సింపిద లతో పాటు, ఎంతో అను భవాన్ని ప్రసాదించాడు. ఇకపైసాటి వ్న పు లకు ఉపియా గపిడే వు ంచి పిను లు చేస్తూ, జీవితంలోని వివిధ అంశాల గు రంచి లోతు గా ఆలోచిస్తూ శేషజీవితాన్ని ఫల వంతంగా సాగించు," అని సిలహా ఇచ్చాడు వృద్ధుడైన ఆయన గురు వు.

తన గు రు మసిలహాను అంగీకరిస్తున్నట్టు తల పింకించాడే తప్పి, అంకాయుఖ వాటిని అసిలు పిట్టించు కోలేదు. వినోదం తప్పి వు రేదీ తెలియు ని కొందరు వి త్రు లు ఆయు న చు ట్నూ చేరారు. హాస్యాక్తులతో అంకాయుఖకు వినోదం కలిగిస్తూ, ఆయు న సింతోషిపిడేలా పొ గు డు తూ, ఆయు న నుంచి తవు కు కావలసీన వాటిని సింపాల్లు ంచు కునేవారు.



ఆ కాలంలో చిన్న చిన్న రాజ్యాలు తరచూ ఒకదానితో ఒకటి యు ద్ధాలు చేస్తూండేవి. యుద్ధంలో గెలుపొందిన రాజ్యం సైనికులు ఓడిపొల్లు న రాజ్యం ను ంచి స్త్రీ పిురు షు లను బానిసలుగా తరలించుకుని వెళ్ళేవారు. వారిని ఎవరు కావాలన్నా అడిగిన డబ్బు చెల్లించి కొనుక్కో వచ్చు. అలా బానిసిలు గా వి క్రంయు ంచబడే వారిలో కొందరు ప్రతిభావంతు లు గానూ, జ్ఞాన సింపిన్నులు గానూ ఉ ండేవారు. అ ల్లు నా యు జమా ను లు వారిచేత కఠిన శ్రవు చేల్లు ంచే వారు. బానిస వృద్ధుడైనా, బలహీనుడైనా వ్యాధి గ్రస్తుడై మరణించబోయే స్థితిలో వున్నా కూడా ఏమా త్రం కనికరం చూ పికుండా కఠినమైన పిను లు చేల్లు ంచు కునేవారు.

అంకాయుఖ వద్ద కూడా పిలు మంది బాని సిలు ఉన్నారు. వాళ్ళను పిర్యవేక్షించే అధికారి పిరవు క్రూరు డు. అంకాయుఖ ఉత్తవు మైన ద్రాక్షపిళ్ళ తోట వేయాలని నిర్ణయు ంచాడు.



అందు కోసం రాళ్ళతో నిండిన భూ వి ని బాగు చేయు డానికీ, దు న్నడానికీ బానిసిలు రాత్రింబవళ్ళ్ళ కష్టిపిడి చెమటోడ్చ వలసివచ్చింది. అలా కష్టిపిడి పినిచేస్తున్నప్పిటికీ క్రూరుడైన బానిసిల అధికారి, ''త్వరగా కానివ్వండి, సోవు రి గాడిదల్లారా! ఇంత వు ందగొడిగా పిని చేస్తూంటే, తోట తయారయ్యేదెప్పుడు? ఉత్తమమైన ద్రాక్ష పండేదెప్పుడు? ఆ ద్రాక్ష నుంచి తయూ రయ్యే వు ధు రసాన్ని వు న యు జవూ ని తాగేదెప్పుడు?'' అంటూ కొరడా ఝళిపించేవాడు.

తోటపిని ఎంతవరకు వచ్చిందో చూ ద్దావు ని ఒకనాడు అంకాయు ఖ అటు కేసీ వచ్చాడు. ఆ సివు యు ంలో అధికారి బానిసిలను బెదిరించడం ఆయు న విన్నాడు. ''అవును, నేను ఇక్కడ పేంచు తూ న్న ద్రా ప్రిపించంలోనే చాలా ఉత్తమమైనది. నా సొంత తోటలో పిండిన ద్రా నుంచి తయారైన మధురసాన్ని చవిచూసే ణాలకోసం ఎదు రు చూ స్తున్నాను,'' అన్నాడు.

''వూ ర్ఖులారా, విన్నారా వు న యు జవూ ని వూ టలు! వీ రు పిండించే ద్రా వు ంచి తయూ రయ్యే వు ధు రసిం కోసం ఆయు న ఆత తగా ఎదు రు చూ స్తున్నారు!'' అంటూ కొరడాతో బానిసల వీపులను ఛెళ్ళుమనిపించసాగాడు.

''అయ్యో!'' అని బాధతో మూలిగిన ఒక బానిసి, ''ఈ తోటలో పిండే ద్రా ల వు ంచి తయూ రయ్యే వు ధు రసాన్ని యు జవూ ని ఈ జన్మలో చవిచూడలేడు,'' అన్నాడు మెల్లగా.

అల్లు నా అది పిర్యవే కుడికి వినిపించడంతో, ''ఏవు న్నావూ దు ర్మార్గుడా!'' అని గద్దిస్తూ అడిగాడు దిక్కులు పిక్కటిల్లేలా.

''ఏవు న్నాడేమిటి?'' అని వెనక్కు తిరిగాడు యు జవూ ని.


పిర్యవే కుడు బానిస వు డపిట్టి వు ందు కు తోస్తూ, ''ఈ వెధవకు పిచ్చెక్కింది. అందు వల్లే ఏదో వాగాడు!'' అన్నాడు.

''ఏం చెప్పావో దాన్ని వు రోసారి చెప్పు!'' అని ఆజ్ఞాపించాడు యు జవూ ని.

''ఈ తోటలో కాచే ద్రా ల వు ంచి తయూ రయ్యే వు ధు రసాన్ని వు న యు జవూ ని రు చి చూడలేడు, అన్నాను,'' అని చెప్పాడు బానిస.

అంతటా కొంతసమయం నిశ్శబ్దం అలవు కున్నది. యు జవూ ని ఆ పొగరు బోతు బానిసిను కఠినంగా శిక్షించగలడని అందరూ అను కున్నారు. అల్లు తే, అంకాయు ఖ అక్కడి వు ంచి వక్షనంగా వెళ్ళిపొయూ డు.

రోజులు గడిచాయి. ద్రా తోట విరగకాచింది.



నిగనిగలాడే ఆ ద్రాక్ష పళ్ళ నుంచి మధురసం తయారు చేయడానికి దూర ప్రాంతం నుంచి నిపుణులైన వారిని పిలిపించారు. మధురసం తయారయింది. దానిని అందమైన మధు పాత్రలో నింపి, యజమాని ముందున్న మేజామీద ఉంచారు. అంకాయస్ పరమానందం చెందాడు. దానిని రుచి చూడడానికి ముందు ఆనాడు భవిష్యత్తు చెప్పిన బానిసను పిలుచుకు రమ్మన్నాడు. మధురసాన్ని సేవిస్తూ, తమ యజమాని బానిసను శిక్షించగలడని అందరికీ అర్థమయింది.

బానిస రానే వచ్చాడు. వాడి ముఖంలో పశ్చాత్తాపంగానీ, భయంగానీ లవలేశం కూడా కనిపించలేదు. ప్రశాంతంగా నిలబడ్డాడు.

అంకాయస్ గట్టిగా నవ్వుతూ, "ఆనాడు నువ్వు వ్యర్థంగా పలికిన మాట గుర్తుందా? ఇప్పుడు చూడు నేను అదే తోటలో పండిన ద్రాక్ష నుంచి తయారు చేసిన మధురసాన్ని రుచి చూడబోతున్నాను," అంటూ తన వెనకా, ఇరువైపులా నిలబడ్డ తన మిత్రులు, సేవకుల కేసి ఒకసారి గర్వంగా చూసి, మళ్ళీ బానిసతో, "ఇప్పుడేమంటావు?" అంటూ నవ్వసాగాడు.

"చేతికందింది, నోటికి అందకపోవచ్చు కదా?" అన్నాడు బానిస ప్రశాంత కంఠస్వరంతో.

అంకాయస్ మరింత గట్టిగా నవ్వుతూ, మధుపాత్రను అందుకున్నాడు. ఆ క్షణమే ఒక సేవకుడు పరుగున వచ్చి, "ప్రభూ! కోరలు తిరిగిన భయంకరమైన అడవిపంది ఒకటి మన తోటలో వినాశనం చేస్తున్నది!" అన్నాడు.

"ఏమిటీ, అడవిపందా?" అంటూ మధుపాత్రను మేజామీద ఉంచి, దాపుల గోడకు వేలాడుతూన్న ఖడ్గాన్ని తీసుకుని అడవిపందిని చంపడానికి పళ్ళతోట కేసి పరిగెత్తాడు, అంకాయస్.

అయితే, అతడు అడవిపందిని చంపలేదు. అడవిపంది అతన్ని చంపేసింది!

మనం ఎంత జాగ్రత్తగా పథకం వేసినప్పటికీ, ఒక్కొక్కసారి అనుకోని సమయంలో, అవాంతరాలు వస్తూంటాయి. పరిస్థితి వికటిస్తుంది. దాన్నే చేతికి అందింది నోటికి అందకపోయిందని అంటూ ఉంటాం! –(ఎం.డి)

శాస్త్రజ్ఞానం-లోకజ్ఞానం

రామాపురంలో రంగనాధుడనే వైద్యుడుండేవాడు. ఆయుర్వేదం ఆయనకు కొట్టినపిండి. ఎవరెవరి శరీర తత్వాన్ని బట్టి, జీవనశైలిని బట్టి, వారికి ఏయే వయసులో, ఏయే రుగ్మతలు వచ్చే అవకాశముందో ఇట్టే చెప్పేవాడు.

తన దగ్గరకు వచ్చే రోగుల వాలకాన్ని బట్టి, వారు చెప్పక ముందే వారి బాధేమిటో, దానికి మూలకారణమేమిటో కూడా చెప్పి, వారిని ఆశ్చర్యపరిచేవాడు. ఆ కారణంగా అతడికి వైద్యం బాగా ఎరిగినవాడనే పేరొచ్చిందికానీ, రోగులు మాత్రం అంతగా వచ్చేవారు కాదు.

ఒకనాడు, దూర ప్రాంతానవున్న చరకాచార్యుడనే గురువు రంగనాధుణ్ణి చూడడానికి వచ్చాడు. ఆ సమయంలో ఒక స్త్రీ రంగనాధుడి దగ్గిరకు వచ్చి, "అయ్యా! నా వయసు ఇరవై ఏళ్ళు. ఇంత చిన్న వయసులోనే, వచ్చిన రోగమేమిటో అంతు బట్టకుండా వుంది..." అని ఇంకా ఏదో చెప్పబోతూండగానే, రంగనాధుడు ఆశ్చర్యపోతూ, "నీ వయసు ఇరవై ఏళ్ళేమిటమ్మా? ఎంతలేదన్నా ఇరవై ఎనిమిదేళ్ళకు తక్కువుండదు," అన్నాడు.

ఆ మాట వింటూనే వచ్చిన స్త్రీ ముఖం మటమటలాడించుకుంటూ గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయింది.

రంగనాధుడు, తన గురువు చరకాచార్యుడి కేసీ తిరిగి, "ఏమిటో, గురువర్యా! వచ్చిన రోగుల్లో కొందరు మధ్యలో చిరాగ్గా తిరిగి వెళ్ళిపోతున్నారు," అన్నాడు.

దానికి చరకాచార్యుడు నవ్వి, "తెలుస్తూనే వుందిగదా, రంగనాధా! నీకు శాస్త్రజ్ఞానమైతే వుంది కానీ; లోకజ్ఞానం కొరవడింది. వచ్చిన వాళ్ళతో నిజం చెప్పినా వాళ్ళు బాధపడేలా కాకుండా లౌక్యంగా చెప్పడం అవసరం కదా!" అన్నాడు. - జి. త్రివిక్రం



చందమామ కబుర్లు



మహిళల కోసం మసీదు

మసీదు నుంచి పిలుపు వినగానే భక్తులైన ముస్లింలు రోజుకు ఐదు సార్లు నమాజు చేయాలని చెబుతారు. అయినా మహిళలను, మసీదులలోకి అనుమతించరు. వాళ్ళు ఇళ్ళనుంచే ప్రార్థనలు చేస్తుంటారు. ముస్లిం మహిళలను మసీదులోకి అనుమతించడంపై ఒకవైపు చర్చ జరుగుతున్న ఈ కాలఘట్టంలోనే, తమిళనాడు పుదుకోట్టై జిల్లాలో మహిళలకు ప్రత్యేకంగా మసీదు నిర్మించాలని నిర్ణయించారు. దీనికి అనువైన స్థలంగా పరంబూరును ఎంపిక చేశారు. ఇక్కడే ముస్లిం బాలికలకు పాఠశాలను కూడా నిర్మించనున్నారు. 'చాయా విమన్స్ ఫెడరేషన్' అనే సంస్థ వీటి నిర్మాణాలకు పూనుకున్నది.



కళ్ళ నుంచి రాళ్ళు

నేపాల్ జనక్‌పూర్ జిల్లా ఆనంద్‌నగర్‌కు చెందిన పదకొండేళ్ళ మందీప్ పోఖ్రేల్ అనే కుర్రాడికి ఎలాంటి మాయలు, మంత్రాలు, మాయాజాలాలు తెలియవు మా అయితే అతడి కంటి నుంచి కన్నీరు కారినప్పుడల్లా బియ్యపుగింజల పరిమాణంలో రాళ్ళు రాలుతున్నాయి. అతడు ఎప్పుడు నవ్వినా, ఏడ్చినా కళ్ళ నుంచి రాళ్ళు రాలుతున్నాయి. కారణం అంతుబట్టక డాక్టర్లు అయోమయంలో పడ్డారు. ఎలాంటి ఆధునిక వైద్యమూ పనిచేయక పోవడంతో ప్రస్తుతం ఆ కుర్రాడి తల్లిదండ్రులు ఆయుర్వేద, సిద్ధ, యునాని వంటి సంప్రదాయ వైద్య విభాగాలవైపు ఆసక్తి చూపుతున్నారు. కొంతలో కొంత ఉపశమనం కలిగించే విషయం ఏమంటే, ఆ కుర్రాడికి ఇలా రాళ్ళు పడడం వల్ల కళ్ళల్లో ఎలాంటి నొప్పి కలగడం లేదు!

THE ADVENTURES OF G-man

ఆంద్రోమేనియా

కథ : పాతాళలోకం   భాగం 1

ఇంతవరకు జరిగిన కథ: టెర్రోలీన్ సేనలోని హంతకులైన మరమనుషుల (రోబోట్‌ల) దాడిలో గాయాలు తగిలి, అలిసి పోయిన జీ-మ్యాన్ అక్కణ్ణుంచి పారిపోతాడు. గొప్పగా అసఫలత సంభవించినా, పూర్తిగా పరాజయం పొందని జీ-మ్యాన్ మరో మహత్తరమైన పన్నాగాన్ని పన్నుతున్నాడు.



థార్ ఎడారిలో ఎక్కడో ఓ రహస్య స్థావరంలో ఒకచోట...

జి-మ్యాన్‌కి తెలుసు ఒక పురాతనమైన పారిపోయే మార్గం...

అది ఓ సమాంతర విశ్వాలకి* దారితీస్తుంది.

*మనలాంటివే అయిన వేరే ప్రపంచాలు.

పథకం ఏమిటంటే: ఇతర ప్రపంచంలోని జి-మెన్‌లనందరితోనూ తను కలిసి, టెర్రోలీన్ శక్తిని అణచడం.

కానీ అటువంటి ప్రపంచాలు నిజంగా ఉంటాయా?

అవి మనలాంటి జీవరూపాలని కలిగి వుంటాయా?

కలిగివున్నా, అక్కడ ఓ జి-మ్యాన్ ఉంటాడా?





మ్మ..మ్మ...
సరే, కనీసం
అలాగే అనిపిస్తోంది...
ఇంతవరకూ

మనుషులూ అలాగే అనిపిస్తున్నారు.

కానీ, వాళ్ళు సంతోషంగా కనిపించడంలేదే...

వెళ్ళి కనుక్కోవాలి.

అమిత వేగంగా వెళ్ళి, జీ-మ్యాన్ దేశదిమ్మరుల సమూహాన్ని చేరుకుంటాడు.



నువ్వెక్కడకెళ్ళావు జి-మ్యాన్ ?

నువ్వు చల్లగా ఉండాలి జి-మ్యాన్.

అతను పారిపోయొచ్చాడు.

నువ్వింకా బతికే ఉన్నావా?


నేను నమ్మలేకపోతున్నాను.

మనల్ని కాపాడేవాడొచ్చాడు హేయ్...


నీకేమీ జ్ఞాపకం లేదా జి-మ్యాన్? ఆ దుర్మార్గుడు నీ జ్ఞాపకశక్తిని కూడా దోచుకున్నాడా?... ఇప్పుడు నువ్విక్కడున్నావు. మళ్ళీ మాలో ఆశ మొలకెత్తుతోంది...

ఆగండాగండి, ఏం జరుగుతోందో నాకెవరైనా చెబుతారా?




ఇదంతా కొన్నేళ్ళ క్రితం ప్రారంభమయింది. ఆ కోటీశ్వరుడు టెర్రోలీన్, విశ్వంలోని భూమినీ, ఫ్యాక్టరీలనీ కొనెయ్యడం మొదలెట్టాడు.


అందరూ సంతోషంగా వుండేవారు. ఆర్థిక వ్యవస్థ గొప్పగా వుండేది. అతను బాగా జీతాలిచ్చేవాడు.


అతని దురాలోచనలని ఎవరూ ఊహించలేకపోయారు. ఎవ్వరూకూడా, నువ్వుతప్ప, జీ-మ్యాన్.
నువ్వు మమ్మల్ని హెచ్చరించావు కూడా. కానీ అప్పటికే ఆలస్యం అయిపోయింది. టెర్రోలీన్ మా భూముల్నే కాక, మా మెదళ్లను కూడా అదుపులో పెట్టేసుకున్నాడు.


G-man
కి శక్తినిచ్చేది


అంతే, ఒకరోజున అందర్నీ,
అతను కాటేశాడు, పాములాగా...
కానీ అప్పటికే అతను చట్టాన్ని అధిగమించిపోయాడు. అతనే చట్టం అయ్యాడు.




అంతా అరాచకంగా తయారయింది. అతను చెప్పినట్లు చేశావా బతికావు, లేదా చావే గతి.



నువ్వతనితో పోరాడావు, గొప్పగా పోరాడావు జీ-మ్యాన్.
కానీ మిగతా వాళ్ళలాగే నువ్వూ ఓ రోజున మాయమయిపోయావు...

నువ్వెక్కడికెళ్ళావు జీ-మ్యాన్?

వీళ్ళందరూ ఆ టెర్రోలీన్ కబంధ హస్తాలనుండి విముక్తి పొందేందుకు నాపై ఆధారపడి వున్నారు.

వాళ్ళకి తెలియదు, నేను, వాళ్ళనుకుంటున్న జీ-మ్యాన్‌ని కానని.





తర్వాత: ఈ ప్రపంచపు జీ-మ్యాన్ ఇంకా బతికున్నాడా? ఒకవేళ బతికున్నా, అతను మన ప్రపంచానికి సాయపడగలడా? జీ-మ్యాన్ ఈ సమాంతరపు విశ్వానికి ప్రయాణం చేయడం వృధాయేనా? పాతాళలోకం యొక్క తరువాయి సంచికలో చదవండి.

నాకు రంగు వెయ్యండి కళకళగా, సరదాగా.

జి-మాన్ క్విజ్

1. మేజర్ సూర్యరాజ్ పి.టి.ని బోధించేది ______________ హైస్కూల్లో

ఏ) సెయింట్ పీటర్

బి) సెయింట్ మేరీ

సి) సెయింట్ థామస్

2. టెర్రోలీన్ ఈ కింది రకపు ఒక భారీ సైన్యాన్ని తయారుచేస్తున్నాడు ______________

ఏ) మెషీన్లు (యంత్రాలు)

బి) ఆండ్రాయిడ్లు

సి) రోబోట్లు

3) టెర్రోలీన్ రహస్య సైన్యం టి-టవర్‌కి __________ మైళ్ళ కింద వుంది

ఏ) 300 మైళ్ళు

బి) 100 మైళ్ళు

సి) 400 మైళ్ళు

4) జి-మ్యాన్ ఆండ్రాయిడ్లని నాశనం చేసేందుకు తన ______ బీమ్‌ని (కాంతిపుంజాన్ని) వాడతాడు

ఏ) గ్రీన్ (ఆకుపచ్చ)

బి) రెడ్ (ఎరుపు)

సి) బ్లూ (నీలం)

5) జి-మ్యాన్ రోబోట్లని నాశనం చేస్తూవుంటే, మరింత ________ మెషీన్లు పుట్టుకొస్తుంటాయి

ఏ) అతి పెద్దవి

బి) ముద్దొచ్చేవి

సి) అందమైనవి

1-సి, 2-బి, 3-ఏ, 4-సి, 5-ఏ



అరుణాచలప్రదేశ్ జానపద కథ

విలువిద్య పోటీ!



ఒకానొకప్పుడు అరుణాచలప్రదేశ్ డిబాంగ్ లోయను ఆనుకుని ఉన్న ఇదు మిష్మి గిరిజన పల్లెల సమీపంలో ఉన్న అడవుల్లో కోతులు మందలు మందలుగా నివసిస్తుండేవి. అవన్నీ బాణాలు వేయడంలో అపరిమితమైన ఆసక్తినీ, నైపుణ్యాన్నీ కనబరచేవి.

పెద్దకోతులు, పిల్లలకు శిక్షణ ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధను కనబరచేవి. "బాల్యంలోనే పట్టుకోవాలి!" అనే మాటమీద పెద్ద కోతులకు పరిపూర్ణమైన నమ్మకం ఉండేది. విలువిద్యలో నిపుణులైన తమ తాతముత్తాతలు తమకు శిక్షణ ఇచ్చినట్టే, తమ పిల్లలకు, మనవళ్ళకు విలువిద్యా శిక్షణ ఇవ్వాలని దీక్షతో కృషి చేసేవి. విల్లమ్ములూ, బాణాలూ చేయడానికి ఉపయోగపడే మంచి వెదుళ్ళు, పేములు, ఏ లోయలో ఉన్నా, శ్రమను పట్టించుకోకుండా వెళ్ళి తీసుకు వచ్చేవి. వెదుళ్ళతో దృఢమైన విల్లులనూ, పేముతో పదునైన బాణాలనూ తయారు చేసుకునేవి. వాటిని ఉపయోగించడంలో అపరిమితమైన ఆనందాన్ని పొందేవి.

ప్రతిరోజూ తెల్లవారక ముందే పిల్లకోతులు క్రమం తప్పకుండా బాణాలు వేయడంలో శిక్షణ పొందేవి. చేతులకు దృఢమైన పట్టు, గురితప్పకుండా లక్ష్యాన్ని ఛేదించడానికి తదేక దృష్టి, అచంచలమైన ఏకాగ్రత అలవడేలా పెద్ద కోతులు, చిన్న కోతులకు శిక్షణ ఇచ్చేవి. తూర్పు కొండల నుంచి అరుణోదయం కాగానే, "సరిగ్గా పట్టుకో!" "నారిని గట్టిగా లాగు!" "గురిచూసి కొట్టు!" "చేయి వణకకూడదు!" "ఒక కన్ను మూసుకో!" "అదిగో పండు కనిపిస్తుందికదా!" "గురి చూసి నారిని చెవులదాకా లాగి ఒక్క దెబ్బతో ఆ ఎగురుతూన్న పిట్టను కొట్టు!" మొదలైన సూచనలతో, రివ్వు రివ్వుమంటూ దూసుకుపోయే బాణాల శబ్దాలతో, అరుపులతో, కేకలతో, కీచు కీచు శబ్దాలతో ఆ కొండ ప్రాంతమంతా మారుమ్రోగేది. దీనికంతా కారణం పెద్ద కోతులు, పిల్లకోతులకు విలువిద్యలో శిక్షణ ఇవ్వడమే.

అప్పుడప్పుడూ పెద్ద కోతులు చిన్న కోతులతో ఉత్తుత్తి యుద్ధాలు చేసి వినోదించేవి. ఆ సమయంలో, ఇరువైపుల నుంచీ బాణవర్షం కురిసేది. లోయ అంతా బాణాలతో నిండిపోయేది.



అందువల్ల ఉదయకాలంలో పక్షులు అటువైపు ఎగరాలన్నా, లేళ్ళు, ఎలుగుబంట్లు మొదలైన జంతువులు అటుకేసి వెళ్ళాలన్నా భయపడేవి.

ఇలాగే కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా, కోతులు కోతులే కదా! వాటి బుద్ధి ఎలా బుద్ధిగా ఉంటుంది? కోతుల నాయకుడి చిన్న కొడుకు ఒకనాడు, "ఇలా ఎన్నాళ్ళని శిక్ష పొందుతూ ఉంటాం? కాస్త వినోదం కూడా కావాలి కదా? మన నైపుణ్యాన్ని ఎప్పుడో ఒకప్పుడు ఉపయోగించకపోతే అభ్యాసంవల్ల ఒరిగే దేమిటి?" అన్నాడు.

"అవును. మనమంటే లెక్కచేయని ఆ పొగరుబోతు ఏనుగుకూ, కోరలమెకానికీ అప్పుడప్పుడూ మన సత్తా కాస్త చవి చూపాలి. అప్పుడే మనల్ని ఉదాసీన పరచవు" అన్నాయి దాని స్నేహితులైన లాలు, కాలు అనే కోతులు.

"అవును, వాటికి మరువరాని గుణపాఠం నేర్పాలి!" అని వంతపాడింది విట్టూ అనే పేరికి కోతి. కిచకిచమంటూ నవ్వుతూ ఒక నల్ల కోతి, "దుర్మార్గమైన ఆ తోడేలు చేసు ఆఘాయిత్యం చూశారా! పాపం అమాయకమైన ముంగిసను ఎలా హింసిస్తుంది? భయంకరమైన దాని నోటిలోకి బాణం వదిలితే ఎంత సరదాగా ఉంటుంది!" అన్నది. ఆ మాటకు తక్కిన కోతులన్నీ నవ్వాయి. ఆ తరవాత ఒక్కొక్క కోతికి ఒక్కొక్క ఆలోచన పుట్టుకు వచ్చింది. పిల్ల కోతులన్నీ నిజమైన వినోదం కోసం ఉబలాట పడసాగాయి. వాటికి తోచిన పథకాలను రూపొందించుకున్నాయి.

మరునాటి ఉదయం నుంచే డిబాంగ అడవి ప్రాంతంలో కోతులు పెట్టే బాధలు పెరిగిపోయాయి. వాటి బాణాల దెబ్బలకు రోజూ ఎవరో ఒకరు గురయ్యేవారు. ఆఖరికి అవి ఇదుమిష్మి పిల్లవాళ్ళను కూడా వదిలిపెట్టలేదు. కోతులు వదిలే బాణాలు పిల్లల తలల మీదుగా దూసుకుపోయేవి. ముసలివాళ్ళ తలపాగాలను ఎగురగొట్టేవి. బయట ఎండబెట్టిన మాంసపు ముక్కలను బాణాలు తన్నుకుపోతూ ఉంటే ఇదూ స్త్రీలు నిస్సహాయంగా చూస్తూ ఉండేవారు!

కోతులు పెట్టే బాధలు ఇక భరించలేక పస్య మృగాలూ, పిపలూ ఒకనాడు ఆనో దగ్గరికి వెళ్ళాయి. దయామయుడూ, గొప్ప శక్తిమంతుడూ అయిన దేవుడు ఆనో. అయిన వాటిని చూడగానే, "అందరూ కలిసి కట్టుగా ఒక్కసారిగా వచ్చారేమిటి? ఎందుకలా విచారంగా

ఉన్నారు ?'' అని ఆదరంతో పిలకరించాడు.

''ఏం చెప్పమంటారు ప్రభూ! ఈ రోజుల్లో ఏ ఒక్కరం కూడా ప్రశాంతంగా మా బతుకు మేము బతకలేకున్నాము,'' అన్నది చెకుముకి పిట్ట దీనంగా.

''ప్రభూ! ఈ వుంటరి కోతులు పెట్టే బాధలు రోజు రోజుకూ మితిమించి పోతున్నాయి. నిన్న ఉదయం నా కూన అరటి పండు తినడానికి నోరు తెరిచి అలాగే మూలుగుతూ నేలకొరిగింది. చాటు నుంచి కోతి వేసిన పదునైన బాణం దాని గొంతులోకి దిగిపోయింది. నా బిడ్డ పడే బాధను చూసి భరించలేక పోయాను. తలపైకెత్తి చూస్తే చెట్టు కొమ్మ మీద బాణాలతో కూర్చున్న రెండు తుంటరి కోతులు పళ్ళికిలిస్తున్నాయి,'' అన్నది ఏనుగు బాధతో తొండాన్ని ఊపుతూ.

''ఈ అన్యాయాన్ని చూడండి ప్రభూ!'' అంటూ ఒక కుందేలు కట్టు కట్టినతన కాళ్ళను చూపుతూ, ''అడవిలో జరుగనున్న క్రీడా పోటీల్లో పాల్గొనాలన్న ఉత్సాహంతో శిక్షణ పొందుతూ ఆడుకుంటున్నాం. ఆట ప్రారంభించామో లేదో నాలుగు బాణాలు వచ్చి నా కాళ్ళకు గుచ్చుకోవడంతో చతికిల పడ్డాను. ఈ గాయాలే గనక లేకుంటే పోటీల్లో తప్పక జయించి ఉండేదాన్ని,'' అన్నది బొట బొటా కన్నీళ్ళు కారుస్తూ.

'దగ్గరికి రామ్మా' అంటూ ఆనో కుందేలు నెమ్మదిగా నిమురాడు. ''మీ బాధలు నాకర్థమయ్యాయి. విచారించకండి. కోతుల వ్యవహారం నేను చూస్తాను. మీరు నిశ్చింతగా వెళ్ళిరండి,'' అంటూ వాటిని గుంపుతో సాగనంపాడు.

మరునాడు ఆనో కోతుల నాయకుణ్ణి పిలిపించి, ''మీ వాళ్ళ విలువిద్యా పాటవం ఎలా మారింది. అడవంతా అదే మాటగా ఉంది,'' అన్నాడు.

''అవును, ప్రభూ. మా పిల్లలు అందులో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్నారు,'' అన్నాడు నాయకుడు గర్వంగా.

''అంటే, ఈ ఏటి అరణ్య క్రీడాపోటీల్లో ప్రథమ బహుమతి మీదే నన్నమాట!'' అన్నాడు ఆనో.

''అవును, ప్రభూ! మా కుర్రాళ్ళు మంచి ప్రతిభావంతులు. బుడతగాళ్ళు సైతం, ఎగిరే సీతాకోకచిలుకనూ, బాణంలా దూసుకుపోయే పిచ్చుకనూ సునాయాసంగా పడగొడుతున్నారంటే చూడండి,'' అన్నాడు నాయకుడు.

''అలాగా!'' అని ఆనో తల పంకించి, ''మీ వాళ్ళ ప్రతిభను స్వయంగా చూడాలని కుతూహలంగా ఉంది. రేమినదీ తీరంలో జరుగనున్న పోటీకి మీలో చాలా గట్టివాడుగా పేరు తెచ్చుకున్న ఒక విలుకాణ్ణి పంపండి,'' అన్నాడు.

మరునాడు అందమైన ఒక కోతి యువ



కుడు, విల్లమ్ములతో వచ్చి ఆనోకు నమస్కరించాడు. అప్పటికే ఆనో చేతిలో బాణం ధరించి నిలబడి ఉన్నాడు. "అంటే, నువ్వూ పోటీకి సిద్ధంగా వచ్చావన్నమాట!" అంటూ కోతియువకుడి కేసి తిరిగాడు ఆనో.

"అవును, ప్రభూ!" అన్నాడు యువకుడు.

"సరే, అదో అలా చూడు," అంటూ ఆనో నది ఆవలి గట్టును చూపిస్తూ, "గట్టుకు దగ్గరగా నీళ్ళల్లో మునిగివున్న పెద్ద బండ కనిపిస్తున్నది కదా?" అని అడిగాడు.



"కనిపిస్తున్నది," అన్నాడు కోతియువకుడు నీళ్ళలోకి పరిశీలనగా చూస్తూ.

"బాణంతో నీళ్ళల్లో మునిగివున్న కొండను కొట్టాలి. అలా కొండను కొట్టగలిగిన వాడే పోటీలో విజేత!" అని వివరించాడు ఆనో.

ఇద్దరూ విల్లమ్ములతో పోటీకి సిద్ధమయ్యారు. పోటీ ఆరంభమైంది. మొదట ఆనో కొండను గురిచూసి బాణం వదిలాడు. 'ఝంగ్' మన్న శబ్దంతో గాలిలోకి దూసుకు వెళ్ళిన లోహపు బాణం ఆవలి గట్టు సమీపంలో నీళ్ళను చీల్చుకుంటూ వెళ్ళి రక్కుమని బండను తాకింది. తరవాత ఆయన వదిలిన నాలుగు బాణాలూ అలాగే వెళ్ళి లక్ష్యానికి తగిలాయి.

ఆ తరవాత కోతియువకుడు విల్లును ఎక్కుపెట్టి, లక్ష్యాన్ని గురిచూసి కొయ్య బాణాన్ని వదిలాడు. అది రివ్వున వెళ్ళింది గాని, బండ సమీపంలో నీళ్ళు తగలగానే కొయ్య బాణం గనక ముందుకు దూసుకు వెళ్ళలేక మెల్లగా ఆగిపోయింది. దాన్ని చూసి కోతియువకుడు దిమ్మెరపోయాడు. ఇంకో బాణం వదిలాడు. అదీ నీళ్ళపై తేలుతున్నది గాని, అందులోకి చొచ్చుకుని వెళ్ళి బండను తాకలేకపోయింది. అతడు ఎన్నిసార్లు బాణం వేసినా అలాగే జరిగింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయాడు. "నా బాణం నీళ్ళ లోపలికి చొచ్చుకుపోవడం లేదు. నేను ఓడిపోయాను," అంటూ తలదించుకున్నాడు కోతియువకుడు. ఆ తరవాత అవమాన భారంతో ఇకపై విల్లమ్ములు ముట్టుకోకూడదన్న నిర్ణయంతో వక్షనంగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

ఆనో చిన్నగా నవ్వుకున్నాడు. తన బాణం ఇనుముతో తయారైనది గనక నీళ్ళలోకి చొచ్చుకుపోగలదనీ, కోతియువకుడి బాణం కొయ్యతో తయారు చేయబడింది కాబట్టి, నీళ్ళలోకి మునగదనీ ఆయనకు ముందే తెలుసు.

ఆ రోజు నుంచే కోతులు విల్లమ్ములను ఉపయోగించే శక్తిని కోల్పోయాయి!




పాఠకులకు కథల పోటీ

ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:

ఒక గ్రామంలో పరమ పిసినారి ఒకడు ఉండేవాడు. ఒకసారి అతనికి పట్నంలో ముఖ్యమైన పనిపడడంతో, తన పదహారేళ్ళ కొడుకును తోడుగా రమ్మన్నాడు. "మనం ఒక బండి మాట్లాడుకుని పట్నం వెళదాం. అయితే, బాడుగ విషయంలో చాలా జాగ్రత్తగా బేరమాడాలి సుమా," అంటూ ఇంటి నుంచి బయలు దేరాడు.

కొంతదూరం వెళ్ళేసరికి ఒక బండి అటుకేసి రావడంతో అతడు దానిని ఆపి, "మమ్మల్ని పట్నం చేర్చడానికి ఎంత బాడుగ తీసుకుంటావు?" అని అడిగాడు.

బండివాడు పది రూపాయలు కావాలన్నాడు. పిసినారి అతన్ని పంపేశాడు. మరి కొంతసేపటికి ఇంకో బండి వచ్చింది. పట్నానికి ఎంత బాడుగ అని అడిగాడు పిసినారి. "పదిహేను రూపాయలు, బాబూ," అన్నాడు బండినడిపేవాడు. వద్దని దాన్నీ పంపేశాడు పిసినారి. మూడో బండి రాగానే దాన్ని ఆపి అడిగితే, "ఇరవై రూపాయలు," అన్నాడు బండివాడు. ఆ బండినీ పంపేశాడు పిసినారి.

కొడుక్కు ఆశ్చర్యం కలిగింది. "వాణ్ణి కూడా ఎందుకు పంపేశావు?" అని అడిగాడు తండ్రిని.

- ♦ పిసినారి ముగ్గురినీ ఎందుకు పంపేశాడు? కొడుక్కు అతడు ఇచ్చిన సమాధానం ఏమిటి?
- ♦ ఆఖరికి తండ్రీ కొడుకులు పట్నం ఎలా చేరుకున్నారు?

100-150 మాటలతో కథను ముగింపు రాసి, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ' కి అని రాయండి. కింది కూపన్ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: జూన్ 30, 2005

పేరు ________________________ వయసు _______ పుట్టిన తేదీ __________

పాఠశాల ______________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____


____

________________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం　　　　విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈక్కాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097



కనకయ్య పట్నంప్రయాణం

కామయ్య, కనకయ్య ఒకే గ్రామంవాళ్ళు. కామయ్య కమ్మరం పనివాడు. కనకయ్య వడ్రంగి. ఇద్దరికిద్దరూ తమ తమ వృత్తుల్లో, మంచి పనితనంగలవాళ్ళు. ఒకసారి ఆ గ్రామానికి పట్నంలో కంచు, రాగి పాత్రల వ్యాపారం చేసే వర్తకుడొకాయన వచ్చాడు. అతడికి కామయ్య చేసే కంచు, రాగి పాత్రల పనితనం బాగా నచ్చింది. మంచి జీతం ఇస్తానని చెప్పి కామయ్యను పట్నం రమ్మన్నాడు.

కామయ్యకు వెళ్ళాలనుందికాని, భార్య అందుకు అభ్యంతరం చెప్పింది. ఐతే, ఆ సమయంలో చెల్లెలిని చూడవచ్చిన కామయ్య బావమరిది కలగజేసుకుని, కామయ్యతో, "తప్పక వెళ్ళు. మంచి జీతమే మాటుంది. నాలుగైదు నెలల పాటు చూసి పనితీరూ, సంపాదనా తృప్తికరంగా లేకపోతే తిరిగి రావచ్చు," అని చెప్పాడు.

ఇది కామయ్యకూ, అతడి భార్యక్కూడా బావున్నట్టు తోచడంతో, కామయ్య వర్తకుడి వెంట బయల్దేరి పట్టణానికి వెళ్ళాడు. ఈ జరిగిందంతా పక్క వీధిలో ఉన్న వడ్రంగి కనకయ్య భార్య కామాక్షికి తెలిసింది. ఆమెకు, తన భర్త కనకయ్యని మించిన వడ్రంగి చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడా లేడని గట్టి నమ్మకం. ఆ కారణంగా, గ్రామం వదిలి పట్టణం పోదామనీ, అక్కడ బాగా సంపాదించి, ఒక చిన్న డాబా ఇల్లు కట్టుకుని సుఖంగా కాలం గడుపుదామనీ భర్తతో పోరుతూ ఉండేది.

ఇప్పుడు, కామయ్య పట్నం వెళ్ళడంతో కనకయ్యకు, భార్య పోరు మరీ ఎక్కువైంది. "భార్యా, పిల్లాజెల్లా ఉన్న కామయ్య వాళ్ళందరినీ ఇక్కడ వదిలి డబ్బు సంపాదనకు పట్నం వెళ్ళాడు. మనకా, నువ్వు నేనూ తప్ప మరెవ్వరూ లేరు. పెళ్ళి నాటి నుంచీ చూస్తున్నాగా, నీకు తెలివితేటలున్నవిగాని, పిరికి పాలెక్కువ," అంటూ, కనకయ్యను బాధపెట్టసాగింది.

ఈ బాధ భరించలేక కనకయ్య బయల్దేరి పట్నం చేరాడు. అక్కడ కామయ్యను కలుసు

డి. శంభుదాసు

కుని సింగతి చెప్పి, తన కెక్కడైనా పని దొరికే మార్గం చూడమన్నాడు. కాని, కామయ్య ఎందర్ని విచారించినా, పట్నంలో ఇప్పుడున్న వడ్రంగులకే పనులు అంతంత మాత్రంగా మన్నవనీ, కొత్తవాళ్ళకు నాలుగు కాలాల పాటు నిలిచే పని దొరకదనీ తేల్చిచెప్పారు.

ఈ పరిస్థితుల్లో కనకయ్య, నాలుగు నెలల పాటు పట్నంలో చాలీ చాలని సంపాదనతో నానా అవస్థలూ పడి, ఇక ఇల్లు చేరడం మేలనుకున్నాడు. ఐతే, చేతిలో చిల్లిగవ్వ లేకుండా తిరిగొచ్చిన తనను, భార్య మరింత చులకనగా చూస్తుంది. అందుకని, అతడు బాగా ఆలోచించి, ముక్కు మంచి తల మీదికి చుట్టుకున్న తలగుడ్డతో చీకటి పడుతున్నవేళ ఇల్లు చేరి, తలుపు తట్టాడు.

భార్య కామాక్షి తలుపు తెరుస్తూనే అతణ్ణి చూసి, అదుర్దాగా, "ఇదేమిటి? ముక్కూ, చెవులూ కనబడకుండా తలగుడ్డ బిగించావేమ్?" అని అడిగింది.

దానికి కనకయ్య నిబ్బరంగా, "పట్నంలో సంపాయించిన డబ్బు సంచీతో వస్తుండగా, చీకటి పడేవేళ గ్రామ పొలిమేరల్లో ముగ్గురు దొంగలు నన్ను అటకాయించారు. కష్టపడి సంపాయించిన డబ్బు కదా - నేను సాహసించి తిరగబడ్డాను. అప్పుడు దొంగల్లో ఒకడు కత్తి చూపిస్తూ, "నీకు ప్రాణమే కావాలో, డబ్బే కావాలో వెంటనే తేల్చుకో! నోరు మెదపకుండా డబ్బు సంచీ ఇచ్చావో ప్రాణాలతో వదులుతాం. అలాకాక తిరగబడి గొడవ చేశావో, ముక్కూ చెవులూ కోసేస్తాం," అన్నాడు.

"అయ్యో, ఇంత అన్యాయమా! ఆ పాడు డబ్బు, ఆ దొంగల ముఖాన కొడితే సరిపోయేదిగదా, ముక్కూ చెవులూ లేకుండా నలుగురిలో ఎంత అవమానం, సీగ్గు చేటు," అంటూ కామాక్షి, భర్త ముఖం మీద మన్న గుడ్డను తీయబోయేంతలో, కనకయ్య దాన్ని తనే లాగి, "నువ్విప్పుడన్న పనే చేశాను. పట్నంలో సంపాయించినదంతా ఆ దుష్టుల పాలయింది. భయం వదలక, ముక్కూ చెవుల్ని అలా కప్పి ఇల్లు చేరాను," అన్నాడు గొంతు కాస్త వణికిస్తూ.

"వాళ్ళు దోచుకున్నది డబ్బునే కదా, వడ్రంగి పనితనాన్ని కాదు గదా? బాధపడకు," అంటూ కామాక్షి భర్తను ఊరడించింది.





కపటయోగి

పూర్వం కురు రాజ్యంలోని పాంచాల నగరానికి, రేణుకుడు రాజుగా ఉండేవాడు. అదే కాలంలో హిమాలయ పర్వతాల్లో ఐదు వందల మంది సాధువులకు గురువైన మహారక్షితుడు అనే తపస్వి ఉండేవాడు.

ఒకప్పుడు మహారక్షితుడు శిష్యవర్గంతో దేశసంచారం చేస్తూ, పాంచాలనగరానికి వచ్చాడు. సాధువుల రాకకు రాజు చాలా సంతోషించి, మహారక్షితుడికి ఉచిత మర్యాదలు చేసి, ఉద్యానవనంలో సాధువులకు వసతి ఏర్పాటు చేశాడు.

వర్షరుతువు ముగిసేవరకూ మహారక్షితుడు అక్కడే ఉండి, రాజు వద్ద సెలవు తీసుకుని, శిష్యులతో తిరిగి హిమాలయాలకు బయలుదేరాడు. మార్గంలో అందరూ ఒకచెట్టు నీడన కూర్చుని, రాజు తమకు చేసిన సత్కారం గురించి చెప్పుకోసాగారు.

మాటల సందర్భంలో రాజుకు సంతాన ప్రాప్తి ఉన్నదా లేదా అన్న ప్రసక్తి వచ్చింది. శిష్యగణంలో ఉన్న జ్యోతిష ప్రవీణులు చర్చలు ప్రారంభించారు. అంతా విన్న గురువు మహారక్షితుడు, "రాజు రేణుకుడికి దైవాంశ గల కుమారుడు జన్మిస్తాడు," అన్నాడు.

మహారక్షితుడు వాక్సిద్ధికలవాడని శిష్యులందరికీ తెలుసు. అందువల్ల వారు రాజుకు మేలు కలగబోతున్నదనుకున్నారు. వాళ్ళల్లో ఒకడికి దుర్బుద్ధి పుట్టింది. వాడు, తక్కిన వాళ్ళతో కొంచెం వెనకగా వస్తానని చెప్పి, అందరూ కనుచూపు మేర దాటిపోగానే వెనుదిరిగి పాంచాలనగరం చేరాడు.

వాడు, రాజదర్శనం చేసుకుని, "రాజా! మేమంతా హిమాలయాలకుపోతూ ఒకచోట విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో, నీమాట తలపుకు వచ్చా మా రాజుకు వంశం నిలబడుతుందా లేదా అన్న ప్రశ్న వచ్చింది. మేము దివ్యదృష్టి వల్ల, నీకు దైవాంశసంభూతుడైన కుమారుడు కలుగుతాడని తెలుసుకుని, ఆ మాట చెప్పిపోయేందుకు వచ్చాము.

ఇక పోయివస్తాం,'' అంటూ తిరిగి వెళ్ళ బోయూ డు.

ఈ వార్త విని ఆనందభరితుడైన రాజు, యోగిని ఆపి, ''మహాత్మా తమరు సామాన్యు లు కారు, దివ్యచరు లు! ఇక్కడే ఉండి పొండి,'' అని కోరాడు.

దు ష్టబు ద్ధి అయి న యోగి అందు కు అంగీకరించాడు. అతడికి రాజు ఉద్యాన వనంలో అన్ని వసతు లూ ఏర్పరచి, గు రు వుగా అతణ్ణిసేవించసాగాడు. ఇక ఈ కపట యోగి ఉద్యానవనంలో ఒక మూల కూరగా యలు కాయి ంచి, వాటిని తోటవూ లీల ద్వారా అమ్మించి, ధనం గడించసాగాడు.

ఈ సవు యు ంలో బోధిసత్వుడు, రేణు క వు హారాజుకు కువూ రు డు గా జన్మించాడు. జాతకర్మలు చేయి ంచి అతడికి సు వు నసు డు అనిపేరు పేట్టారు.

సుమనసుడు ఏడేళ్ళవాడైవుండగా రాజు రేణు కుడికి సావు ంతరాజు లతో యు ద్ధం వచ్చింది. తండ్రి ఇంట లేనప్పుడు సు వు న సు డు ఒకనాడు ఉద్యానవనం చూ డబో యూ డు. అక్కడ ఒక వూ ల కాషాయ వస్త్రాలు ధరించినయోగి మొక్కలకు పాదులు తీస్తూ, కూలివాడికన్న ఎక్కువగా కాయ కష్టం చేస్తూం డడం అతడి కంటబడింది.

సుమనసుడు కపటయోగిని గుర్తించి, అతడికి బుద్ధి చెప్పాలని, ''ఒరే, తోటమాలీ!'' అంటూ కేకపెట్టాడు.

దివ్యచర వుగా పేరుమోసిన కపటయోగి ఈ పిలు పువింటూనే అదిరిపడ్డాడు. తన రహస్యం రాజకువూ రు డు గ్రహించాడని



తెలు సు కున్నాడు. అతణ్ణి ఎలా అయి నా కడతేర్చాలని నిశ్చయి ంచు కుని, ఒక వ్యూ హం పన్నాడు.

సరీగా, రాజు తిరిగి వచ్చే సవు యూ నికి కపటయోగి తన కమండలాన్నీ, పీఠాన్నీ ము క్కలు చేశాడు. ఆశ్రవు ం చు ట్టూ గడ్డీ గాదం విరజిమ్మాడు. తరవాత ఒళ్ళంతా నూనె పై సు కుని, ఆశ్రవు ంలో ఒక వూ ల వూ లు గు తూ పడు కున్నాడు.

రాజు తన గు రు వైన దివ్యచరు ణ్ణి చూ డ బోయూ డు. అతడికి ఆశ్రవు పరిసరాలు అశు భ్రంగా కనిపించాయి.

''వు హాత్మా, ఏం జరిగింది?'' అని అడి గాడు రాజు చేతు లు జోడించి.

''ఇదంతా నీ కొడు కు చేసిన పని!'' అంటూ కపటయోగి, సు వు నసు డు తనకు చేసిన అవమానం గురించి చెప్పాడు.

రాజు ఉగ్రుడైపోయి, తలార్లను పిలిచి, "సుమనసుడి తల నరికి నా దగ్గరకు తీసుకు రండి!" అని ఆజ్ఞాపించాడు.

తలార్లు పోయి, తల్లి దగ్గర కూర్చుని వున్న సుమనసుడికి సంగతి చెప్పారు.

సుమనసుడు తండ్రి దగ్గరకు వచ్చి, "నాన్నగారూ, మహాత్ముడు, పవిత్రుడు అని నువ్వు పూజించే ఆ కపటయోగి చేస్తున్న దేమిటో ద్వారపాలకుల్ని అడిగి చూడు, తెలుస్తుంది," అన్నాడు.

రాజు అప్పటికప్పుడే ప్రాసాదమీనాలు గృ ద్వారాలను కాపలా కాసేవాళ్ళను పిలిపించాడు. వాళ్ళు, రాజుతో దాచకుండా యోగి కూరగాయలు పండించి అమ్మడం గురించి చెప్పారు.

రాజు ఆశ్రమంలో వెదికించగా, కపట యోగి దాచిన ధనం బయటపడింది.

రాజు తన తప్పిదానికి చాలా విచారించి, కొడుకుతో, "నాయనా, నా తొందరపాటు మన్నించు. ఇక, ఈ రాజ్యాన్ని నువ్వే ఏలుకో," అన్నాడు.

అందుకు సుమనసుడు ఒప్పుకోక, "మహిమ గల మూలిక ఎంత పని చేస్తుందో, నోటి వెంట వెడలే మాట కూడా అంత పని చేస్తుంది. నీ నోటి వెంట వెడలినవి దుష్ట వాక్కులు! నీ ఆజ్ఞప్రకారం, నా తల్లి దగ్గర కూర్చుని వున్న నన్ను తలార్లు వధ్యశిల వద్దకు తీసుకు పోబోయారు. నేనిప్పుడే, నీ రాజ్యం విడిచి పోతున్నాను," అన్నాడు.


సుమనసుడి మనసు మార్చవలసిందిగా రాజు, రాణిని కోరాడు. కాని ధర్మచింతగల రాణి ఆ మాట పాటించక కొడుకును దీవిస్తూ, "నాయనా! నువ్వు ధర్మమూర్తివి. నీ అభీష్టాను సారం పవిత్ర జీవనం గడుపుతూ, తరించు," అన్నది.

సుమనసుడు హిమాలయ ప్రాంతం చేరి, అక్కడ విశ్వకర్మ నిర్మించి ఉంచిన కుటీరంలో తపస్సు చేస్తూ కాలంగడిపాడు.

రాజు రేణుకుడు కపటయోగికి మరణ దండన విధించాడు. ఆనాటి నుంచీ యోగులకు రాజ్యంలో ఎవరూ ఆశ్రయం ఇవ్వవద్దని శాసనం చేశాడు.

ఈ విధంగా, దుష్టబుద్ధి అయిన ఒక్క కపటయోగి కారణంగా, యోగులందరికీ తీరని అపకీర్తి కలిగి, కురు రాజ్యంలో వారికి ప్రజాదరణ లేకుండా పోయింది.





విష్ణు కథ

శకుని ధు ర్యోధను డి తల్లి గాంధారికి తమ్ము ్మడు, గాంధారదేశ రాజైన సు బలు డి కుమా రు డు.

వైధవ్యగండం ఉందని సుబలుడు గాంధా రికి ము ందు గా ఒక పోట్టేలు తో వివాహిం జరి పించి, తర్వాత ధ తరాష్ట్రు డితో వివాహి ం చేశాడు. ఆ పోట్టేలు చచ్చింది.

ఈ సింగతి భీము డు ధు ర్యోధను డిని విధ వకు పుట్టిన గోళకా! అని సింబోధించినప్పుడు ధు ర్యోధను డికి తెలిసింది.

ధు ర్యోధను డు సు బలు డిని, శకునిని పట్టి తెచ్చి అతి దుర్భరమైన కారాగార వాసింలో పెట్టాడు.

సు బలు డు గొప్ప తపోము హిము గలవాడు. చనిపోయే ము ందు, తన అస్తికలతో పాచికలు తయా రు చేసి ప్రతీకారం తీర్చాలని శకునికి చెప్పాడు.


తండ్రి అస్తికలతో తయా రు చేసిన పాచి కలు శకుని ఏ అంకె కావాలనుకుంటే అలాగ పడతాయి.

శకుని దగ్గరు న్న పాచికల సింగతి కారాగార పాలకులవలన విని ధు ర్యోధను డు వా వు ను చెరవిడిపించి తన మంత్రిగా చేసుకున్నాడు.

హస్తినాపురంలో శకునికీ, ధర్మరాజుకూ జూదం సాగింది. ధర్మరాజు తనతో తమ్ము ్మ లనూ, ద్రౌపదినీ ఓడాడు.

అదేసమ యం లో ద్వారక అంతఃపుర భవ నంలో సిత్యభామ తో వినోదంగా పాచికలా డుతూ కృష్ణుడు తననూ, రుక్మిణి మొదలైన ఏడు గు రు ము హిషు లనూ ఓడిపోయా డు.

సిత్యభామ, ''అక్కా! ఇప్పుడు ను వ్వూ, ము న నాథు డూ నా సొత్తు! దాన విక్రయ సిర్వాధికారాలూ నాకున్నాయి!'' అని పరిహా



సింగా అంటూ, రుక్మిణి పైట కొంగు తన చేతిలోకి తీసుకుంది.

అప్పుడు కృష్ణుడు ఎటో ఆలకిస్తున్న వాడల్లే, "అభయం!" అన్నాడు.

అలా ఎందుకన్నాడో తెలియక అంతా తెల్లమొహాలువేసి నివ్వెరపోయారు.

అదే సమయంలో హస్తినాపురంలో నిండు సభలో దుశ్శాసనుడు ద్రౌపది కట్టుకున్న చీరపయ్యెద చెరగుతూంటే, అసహాయురాలైన ద్రౌపది చీర పట్టు వదలి చేతులెత్తి, "కృష్ణా!" అని ఎలుగెత్తి మొరపెట్టింది.

దుశ్శాసనుడి రొమ్ము చీల్చి రక్తం తాగుతాననీ, దుర్యోధనుడి తొడలు విరగ్గొడతాననీ భీముడు ప్రతిజ్ఞలు చేశాడు.

దుశ్శాసనుడు లాగుతున్నకొద్దీ ద్రౌపది భుజం మీద నుంచి వస్త్రం అక్షయంగా వస్తూ పెద్ద పోగుపడి, దుశ్శాసనుడికి చేతులు పీకి, ముచ్చెమటలు కక్కుతూ పడిపోయాడు. ద్రౌపది మయసభలో నవ్విందని ప్రతీకారంగా వస్త్రాపహరణం చేయాలనుకున్న దుర్యోధనుడు దించిన తల ఎత్తకుండా కర్ణ, శకుని, దుశ్శాసనులతో సభనుండి నిష్క్రమించాడు. దుర్యోధనుడు, కర్ణుడు, శకుని, దుశ్శాసనుడు దుష్టచతుష్టయంగా పేరుపడ్డారు.

క్రోధము, లోభము, మదము, అసూయ మొదలైన గుణాలకూ, అధర్మానికీ మూల పురుషుడు కలి పుత్రుడు దుర్యోధనుడుగా పుట్టాడు.

నరనారాయణులకు వెన్నిచ్చి, ఒకే ఒక్క కవచంతో తప్పించుకు పారిపోయి సూర్యుడిలో తలదాచుకున్న సహస్రకవచుడు, కన్యగా ఉన్న కుంతికి సూర్యుడి వరప్రసాదంగా కర్ణుడుగా పుట్టాడు.

కుంతి పాండు రాజు భార్య అయ్యాక, ఆమెకు నరనారాయణులలో నరుడు అర్జునుడుగా పుట్టాడు. నారాయణుడు కృష్ణుడే. కృష్ణార్జునులు బావమరదులు.

కుంతి కర్ణుడిని నదిలో వదలగా, నదిలో కొట్టుకువస్తూ దొరికిన పిల్లవాణ్ణి సూతుడి భార్య రాధ పెంచుకుంది. రాధేయుడు, 'సూతపుత్రుడు' - అనిపించుకున్న కర్ణుడిని అంగ దేశానికి రాజును చేసి దుర్యోధనుడు తనకు అండగా చేసుకుని నిబ్బరపడ్డాడు.

కర్ణుడంతటి మహారథుడైన ధనుర్వీరుడు తనకు అండగా ఉండగా అవలీలగా పాండవులను నిర్మూలించడం తథ్యం అని దుర్యోధనుడు నమ్మాడు.



కర్ణుడికి అనేక అనర్థాలు, శాపాలు మళ్ళాయి. సహజ కవచకుండలాలను ఒలిచి బ్రాహ్మణ భిక్షువుగా వచ్చిన ఇంద్రుడికి దానం ఇచ్చేశాడు. అయినా స్వశక్తిమీద అతి విశ్వాసంతో దుర్యోధనుడి నమ్మకాన్ని పెంచుతూ ప్రోత్సహిస్తూనే వచ్చాడు. తన ప్రత్యర్థి అయిన అర్జునుడిని యుద్ధంలో చంపాలని కర్ణుడి ఆశయం. అందుకే దుర్యోధనుడితో చేరాడు. పాండవులు అరణ్యవాసం చేరారు.

సత్యభామ నారదుడికి తాను జూదంలో గెల్చుకున్న కృష్ణుడిని దానం చేసి పుణ్యక వ్రతం చేసింది. నారదుడు కృష్ణుడి ఎత్తు బంగారం, రత్నాలు ఇస్తేగాని కృష్ణుడిని ఇవ్వనన్నాడు. సత్యభామ కృష్ణతులాభారం జరిపించి తన వద్ద ఉన్న స్వర్ణ, రత్న, ధనరాసులన్నీ వేసినా సరితూగలేదు. రుక్మిణి భక్తితో తులసీదళం వేసి కృష్ణుడిని నారదుడి నుండి విముక్తుణ్ణి చేసింది.

అప్పుడు సత్యభామ రుక్మిణితో, ''అక్కా, ఇప్పుడు నేను నీకు దాసీని. భక్తికి మాత్రమే కృష్ణుడు అధీనుడు అని నాకు జ్ఞానభిక్ష పెట్టావు'' అన్నది.

పాండవులు ద్రౌపదితో మత్స్యదేశంలో విరాటరాజు దగ్గర సంవత్సర కాలం అజ్ఞాతవాసం చేశారు.

వలలుడు అనే పేరుతో వంటలవాడుగా ఉన్న భీముడు సైరంధ్రిగా ఉన్న ద్రౌపదిని అవమానించిన కీచకుణ్ణి యుద్ధం చేసి చంపాడు. సుశర్మ ఉత్తర గోగ్రహణంలో ముగ్గురూ భీముడి చేతిలో ఓడిపోయారు. దుర్యోధనుడు మిగిలి ఉన్నాడు.


బృహన్నల అనే పేరుతో పేడివాడిగా అర్జునుడు రాకుమారి ఉత్తరకు నాట్యం నేర్పాడు. ఉత్తర గోగ్రహణంలో నిజరూపంతో అర్జునుడు యోధానుయోధులతో కూడిన కౌరవసైన్యాన్ని చిత్తుచిత్తుగా తరిమాడు.

సుభద్రార్జునుల కుమారుడైన అభిమన్యుడికీ, ఉత్తరకూ వైభవంగా వివాహం జరిగింది.

పాండవులు అరణ్యవాసం చేస్తున్నప్పుడు సుభద్రాభిమన్యులు ద్వారకలోనే ఉన్నారు. బలరాముడి కుమార్తె శశిరేఖను అభిమన్యుడికి కాకుండా దుర్యోధనుడి కొడుకు లక్ష్మణకుమారుడితో పెళ్ళి నిశ్చయించాడు.

అభిమన్యుడు తల్లితో ద్వారక విడిచి అరణ్యమార్గంలో వెళ్తుండగా, భీముడికీ, హిడింబకూ పుట్టిన ఘటోత్కచుడు తారసపడ్డాడు.

ఘటోత్కచుడు తన రాక్షసమాయలతో మాయాబజారును కల్పించి పెళ్ళికి వచ్చిన



వు గపెళ్ళివారిని ఆటలాడించాడు. శశిరేఖను ఎత్తుకొని వెళ్ళి అభిమన్యుడికి ఆటవిక వివాహం చేయించి, మాయా శశిరేఖగా ద్వారకలో పేళ్ళిపెటల మీద కూర్చొని మరింత నాటకం ఆడాడు. తర్వాత కృష్ణుడు అన్న బలరాముడిని సమాధానపరిచి శశిరేఖాభిమన్యుల వివాహం వైభవంగా జరిపించాడు.

మేనల్లుడిగా పుట్టిన కృష్ణుడి చేతిలో కంసుడి బొందెను వదలి, కాలనేమి కృష్ణుడికి మేనల్లుడుగా అభిమన్యుడై పుట్టాడు.

కాలనేమి చిరవిరోధి అయినప్పటికీ, తనకు మేనల్లుడై పుట్టినందువల్ల, అభిమన్యుడు యువకవీరులకు ఆదర్శమవతారగా చిరకీర్తిని పొందేలాగ చేయాలని కృష్ణుడి సంకల్పం.

సుభద్ర గర్భవతిగా ఉంటున్నప్పుడు, అర్జునుడు రణరంగంలో పద్మవ్యూహాన్ని ఎలా ఛేధించాలో ఆ వివరాలు చెప్తూండగా కృష్ణుడు, "అర్జునా, మా చెల్లి సుభద్ర మనస్సు అతి సుకుమారమైనది, ఆమెకు యుద్ధం సంగతులు చెబుతున్నావేమిటి?" అని అంటూ ఏదో మిషమీద తీసుకుపోయాడు.

గర్భవాసంలో శిశువుగా ఉన్న అభిమన్యుడు సగం విన్నాడు; పద్మవ్యూహంలోకి వెళ్ళడమే గాని ఛేదించుకురావడం వినలేదు.

కురురతనమిచేడిరక్తమిపొంగు తో అభిమన్యుడు, "మామయ్య కృష్ణుడు లేకపోతే నా రాజ్యం మనదికాక తప్పదు; ఆ కౌరవహితకులను హితమార్చడానికి నేనొక్కడినే చాలు!" అని, సిగం పరిజ్ఞానంతో బీరాలు పలుకుతూంటే, కృష్ణుడు మేనల్లుడి భుజం తట్టి, "అభిమన్యకుమారా! అంతటివాడవేనోయ్, అల్లుడా! నీవంటి వీరుడికీర్తి చిరస్థాయిగా నిలుస్తుంది! నిన్ను కన్న వీరమాత సుభద్ర నా చెల్లెలైనందుకు నేనెంతో గర్విస్తున్నాను!" అన్నాడు.

ఉత్తరాభిమన్యులు విరాటనగరంలో ఆనందడోలికలూగుతున్నారు.

అజ్ఞాతవాసం జయప్రదంగా ముగించాక కౌరవులను అంతమొందించాలని పాండవులూ, పాండవులను నిర్మూలించాలని దుర్యోధనుడూ యుద్ధానికి ఉవ్విళ్ళూరుతున్నారు.

అటు నుంచి దుర్యోధనుడు, ఇటు నుంచి అర్జునుడు కృష్ణుడి సహాయం అడగడానికి వచ్చారు. నిద్రచాలించి లేచిన కృష్ణుడు, ఎదురుగా పాదాల చెంతనున్న అర్జునుణ్ణి చూసీ, తర్వాత తలమైపు ఆసనములంకరించిన దుర్యోధనుణ్ణి చూశాడు.

అయ్పు ధాన్ని ధరించననీ, య్పు ద్ధం చేయ్ర ననీ, తానొక్కడే ఒక వంత్రు అనీ, య్పు ద్ధవీర్రు ల్యైన యూ దవాుసనాబలవు ంతా ఒకవంత్రు అనీ చెప్పీ, తాను తొలు త చూ సీన అర్జ్ను ణ్ణి కోర్రు కోవు న్నాడ్రు క ష్ణు డ్రు.

అర్జ్ను డ్రు క ష్ణు ణ్ణి కోర్రు కున్నాడ్రు.

యూ దవ సైన్యవు ంతా తనకు దక్కినం దు కు దు ర్యోధను డ్రు వు హిదానందంతో వెళ్ళాడు.

ధ తరాష్ట్రు డు పింపిగా సింజయ్పు డ్రు పాండవులు దగ్గిరికి వచ్చి, య్పు ద్ధం వు ంచిది కాదని శాంతివచనాలు పిలికాడ్రు.

పాండవులు క ష్ణి డిని రాయ్రు బారానికి పింపార్రు.

పాండవులకు అర్ధరాజ్యం ఇవ్వలేకపోతే, ఇంద్రప్రస్థము మొదలైన అయిదు ఊళ్ళ్ళు ఇచ్చినా చాలు నని పాండవులు దూ తగా కృష్ణుడు చెప్పాడు. తాను కురుపాండవుల వు ధ్య శాంతిని, కోర్రు త్తూ సింధి చేయ్రు వచ్చిన వాడిననీ, య్పు ద్ధం తగదనీ నయ్పు వాక్యాలతో ఎంతగానో చెప్పాడ్రు.

సూ దిమ్పు న మోపిన పాటినైనా పాండవూ లకు ఇచ్చేది లేదని దు ర్యోధను డ్రు ఖండి తంగా చెప్పాడు.

అప్పుడ్రు క ష్ణు డ్రు, "హిను వు ంత్రు డితో వి జయ్రు పితాకం ఎగ్రు ర్రు తూ ండగా నే న్రు సారథ్యం చేస్తున్న రథం వీ ద అర్జు ను డ్రు గాండీవాన్నిపట్టి, నీ సేనల్ని చెండాడుతున్న ప్పుడ్రు పిదివేలవు ంది కర్ణు లు న్నా ఒక్కడూ మిగలడు. నీ మొరాలకించే వాడుండడు, నా వూ టలు నవ్ము్మ!" అని కొలు వుకూటం మార్మోగేలా చెప్పాడు.



''ధూ తగా వచ్చి ప్రిగల్భాలతో బెదిరిస్తి న్నావా? నిన్ను బంధిస్తాం!'' అని దుర్యోధ నుడు ఉక్కు(క్రోటిని దుశ్శాసినుడిచేత తెప్పిం చాడు. కృష్ణుడి వెంట వచ్చిన సాత్యకి కత్తి దూశాడు.

కష్ణుడు సాత్యకిని వారించుతూ, ''ఉట్టి చేతులతో సింధి కుదర్చాలని వచ్చిన నన్ను బంధించుడు న్యాయవు నా? నీ బలగు గొప్పది, ఏం చేస్తాను, నేరక వచ్చాను! బంధించండి!'' అన్నాడు.

దుష్టిచతుష్టియుం కష్ణుణ్ణి చుట్టువుట్టి బంధించడానికి చూస్తుంటే, కష్ణుడు వుహో న్నత విశ్వరూపాన్ని ధరించగా, భయూవ హిలైదుర్యోధనాదులు పారిపాయూరు.

నయూన, భయూనచెప్పినకష్ణుడిరాయు బారం విఫిలవైంది. యుద్ధం అనివార్య మైంది. కురుక్షేత్రంలో అనేక అక్షౌహిణుల సైనలతో చేరిన రాజులతో ఉభయపిక్షాలు వుహాభారత రణరంగానికి సిద్ధవైనాయి. రథాల గంటల హోరుతో, అశ్వఘోషితో దిక్కులు పిక్కటిల్లేలాగ రణదుందుభులు మ్రోగాయి.

ఒకప్పుడు పిరశురావుుడు క్షత్రియుల రక్తంతో శవుంతపించకవునే అయిదు వుడు గులను నింపిన కురుక్షేత్రం వుళ్ళి బలి కోరింది.

సింజయుడికి దివ్యదష్టి ఉంది. కురు క్షేత్రం ధతరాష్ట్రుడి వునోనేత్రాలకు కట్టి నట్లుగా చెప్పిడానికి ఉపిక్రవుంచాడు. పుట్టు గుడ్డివాడై, పుత్రవుతో దుర్యోధనుడిని గట్టిగా వుందలించలేని కౌరవచక్రవర్తి ధతరాష్ట్రుడు వింటున్నాడు. భర్త గుడ్డివాడైనందుకు కళ్ళకు గంతలు కట్టుకొన్న వుహాపితివ్రత, గాంధారీ దేవి పిక్కనే కూర్చున్నది.

సంజయుడు చెప్తున్నాడు. వారు వింటు న్నారు. పాండవ, కౌరవ బలాబలాలు సింజ యుడు చెప్పాడు. ఉభయ బలాల తేడా ఏవుటని ధతరాష్ట్రుడు అడిగాడు.

పాండవుల బలవూ, కౌరవుల బలవూ సివూనంగా ఉన్నప్పిటికీ, తవు పిక్షాన కష్ణుడు ఉండడం వల్ల, పాండవుల బలవే వున్నగా ఉన్నదని సింజయుడు, కురు క్షేత్రంలో జరుగుతున్న విశేషాలను సివిస్తి రంగా వర్ణించి చెప్పసాగాడు.





పోయిన ఉంగరం

ఒక శబరరాజు దగ్గర ఇల్లడూ, పిఊదొరా అనే ఇద్దరు కొలువు చేసేవాళ్ళు. వాళ్ళిద్దరూ మంచి స్నేహితులు. ఇద్దరూ నమ్మకమైన వాళ్ళే. కాని రాజుకు ఇల్లడంటే అభిమానమూ, పిఊదొర అంటే ద్వేషమూ ఉండేది.

ఒకరోజు రాజు ఆ ఇద్దరినీ పిలిచి, "మీరిద్దరూ సెలవు తీసుకుని ఇళ్ళకు పొండి. మూడు రోజుల అవతల సింబరం జరుగుతుంది. దానికి రండి. ఇవిగో మీ బహుమానాలు," అంటూ పిఊదొరకు పెద్ద కందదుంపా, ఇల్లడికి చిన్న రాయీ ఇచ్చాడు.

తనకు రాజు పనికిమాలిన రాయి ఇచ్చాడని ఇల్లడికి లోపల కాస్త గ్రున్రుమీగా ఉండి, "ఈ వెధవ రాయిని పనికట్టుకుని ఇంటికి మోసుకుపోవటం కూడా దేనికి, ఇక్కడే ఏ పొదలోనో పారేస్తాను," అన్నాడు.


"వద్దు, వద్దు. ఈ కందదుంపను మోయలేక చస్తున్నాను. మనం వస్తువులు మార్చుకుందాం," అన్నాడు పిఊదొర.

ఇద్దరూ తమ తమ బహుమానాలు మార్చుకుని తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు. ఇల్లడు తన భార్య చేత కంద వండించుకు తిన్నాడు.

పిఊదొరకు రాయి మాట ఆ రాత్రిదాకా జ్ఞాపకం రాలేదు. అతను ఇంటి బయట వెన్నెలలో కూర్చుని, ఆ రాయి తీసి పరీక్షిస్తూ ఉండగా, దాని పగుళ్ళలో ఏదో తళుక్కున మెరిసింది. అతను ఆ రాతిని పగలగొట్టేసరికి దానిలోపల నేర్పుగా దాచి ఉన్న బంగారు నగలు బయటపడ్డాయి.

రాజు పక్షపాతబుద్ధి పిఊదొరకు అర్థమయింది. ఆ నగలు ఇల్లడి కోసం ఉద్దేశించినవి. అయినా వాటిని తానే ఉంచుకోవటానికి పిఊదొర నిశ్చయించాడు. బహుమతులు మార్చుకోవటం జరిగింది గద.

మూడు రోజుల అనంతరం రాజుగారి ఇంటి వద్ద సింబరమూ, విందూ జరిగాయి. ఎంతోమంది వచ్చారు. భోజనాలు చేసే సావిడి



పాక కిటకిటలాడి పోల్చు ంది. రాజు అందరినీ పిలకరిస్తూ, మిరిదొర ధరించిన ఆభరణాలు చూ సీ, ''ఇవి నీకు ఎక్కడివి?'' అని అడిగాత్రు ఆశ్చర్యంగా.

తాము బహు వూ నాలు వూ ర్చుకున్నసింగతి ఇల్లు డ్రా , మిరిదొరా రాజుకు తెలిపార్రు . రాల్చు విలు వ తెలియు కదాన్ని మిరిదొరకు ఇచ్చినం దు కు ఇల్లు డు రాజుకు ˊవూ పిణ కూడా చెప్పుకున్నాడు.

రాజు ఇల్లు ణ్ణి ˊవు ంచాడ్రు . కాని మిరి దొరను హితవూ ర్చటానికి నిశ్చల్చు ంచాడ్రు . మిరిదొర రాజుతో, ''ఈ నగలు నేను ఉంచు కు న్నందు కు ఏలినవార్రు ˊవు ంచాలి. తవు రిచ్చిన బహు వూ నాలను పే వు న్యాయు ంగా వూ ర్చుకున్నాం. కందగడ్డను ఇల్లు డూ, భార్యా భోంచేశార్రు ,'' అన్నాడ్రు .

''నిన్ను వు నపూ ర్తిగా ˊవు న్ము తున్నాను . అందు కు నిదర్శనంగా నీకు నా ఉంగరం బహు వూ నంగా ఇస్తు న్నాను . దీన్ని పొగొట్టు కున్నావంటే వు ట్టు కు నీకు వు రణశిˊ విధి స్తాను . గు ర్తుంచు కో!'' అన్నాడ్రు రాజు, మిరి దొరకు తన వేలిఉంగరం ఇస్తూ.

రాజు తన వీు ద పిగపెట్టినట్టు మిరిదొర గ్రహించి, ఆ ఉంగరాన్ని ప్రాణప్రదంగా కాపాడాలను కున్నాడ్రు . అతని గు డిసేలో ఉంగ రాన్ని దాచే చోటే లేదు .ఆ రాత్రి తన భార్యా, కొడు కూ నిద్రపోయే టప్పుడ్రు అతను తన ఇంటి వు ట్టిగోడలో రంధ్రం తొలిచి, అందు లో ఉంగరాన్ని పేట్టి, తడివు ట్టితో రంధ్రాన్ని కప్పి, గు ర్తు తెలియు రాకుండ ఆ వు ట్టిని గోడతో సివు ంగా చదు ను చేుశాడ్రు .

రెండు రోజులు గడవనిచ్చి రాజు పులిదొర భార్యను పీలిపీంచి, ''నీ వ్రు గు డు ఉంగరం ఎక్కడ దాచాడో కను క్కుని తీసు కువచ్చి నా కిల్చు య్. నీకు బోలెడంత బంగారం ఇస్తాను . ఈ మాట నీ మొగుడితో ముందుగా అనకు; బంగారం చూ సీనప్పుడ్రు అతను ఆశ్చర్య పొతాడ్రు ,'' అన్నాడ్రు .

రాజు తన భర్త ప్రాణం తీయు దలచి ఉంగరం అడిగాడని మిరిదొర భార్య ఎరగదు . ఆవె ఉంగరం కోసం ఇల్లంతా గాలించింది. ఉంగరం కనిపీంచలేదు .

ఆ సాయంకాలం ఆమె, తన భర్త ఇంటికి రాగానే, ''నీ దగ్గిర ఏదో ఉంగరం ఉండెనే, అది ఏవు ల్చు ంది?'' అని అడిగింది.

ఉంగరం తన భార్య కళ్ళ పిడనేపిడిందను కుని మిరిదొర, ''గోడలో దాచాలే,'' అన్నాడ్రు .

మర్నాడు భర్త బయటికి వెళ్ళిన సమయంలో పిఱిదొర భార్య గోడలన్నీ శ్రద్ధగా పరిశీలించింది; అనుమానంగా ఉన్న చోట నల్లా గోడలో గీరింది. చిట్టచివరకు ఆమెకు ఉంగరం దొరకనే దొరికింది. ఆమె చప్పున ఆ రంధ్రాన్ని మట్టితో పూడ్చి, ఉంగరం తీసుకుని రాజుగారి ఇంటికి పరిగెత్తింది.

రాజు ఉంగరం తీసుకుని, ఆమెకు సంచీలో బంగారం ఇచ్చాడు. ఆమె పరమానందంతో ఇంటికి తిరిగి వచ్చి, ఆ సంచీని ఇంటి వెనక పూడ్చిపెట్టింది.

వారం పూర్తి అయిన రోజున పిఱిదొర దగ్గిరికి రాజుగారి మనిషి వచ్చి, "ఉంగరం తీసుకుని రాజుగారు రమ్మంటున్నారు," అని చెప్పాడు.

పిఱిదొర తాను ఉంగరం దాచిన చోట వెతికి, ఉంగరం పోయినట్టు తెలుసుకుని, "నా అయ్యో మాయమైంది!" అనుకున్నాడు. అతను తన భార్యను పిలిచి, "ఉంగరం చూశావా?" అని అడిగాడు. నిజం చెబితే భర్త కొడతాడని గ్రహించి ఆమె ఉంగరం చూడలేదన్నది.


పిఱిదొర కాళ్ళీడ్చుకుంటూ రాజు వద్దకు వెళ్ళి, ఉంగరం చూపలేనన్నాడు.

"అయితే నీకు మరణదండన తప్పదు," అన్నాడు రాజు.

"శిక్ష రేపటిదాకా వాయిదా వెయ్యండి. ఈ లోపల నా వ్యవహారాలు చక్కబెట్టుకుంటాను," అన్నాడు పిఱిదొర.

"సరే, రేపు ఉదయం కసాయివాళ్ళను నీ ఇంటికి పంపిస్తాను," అన్నాడు రాజు.

పిఱిదొర కాళ్ళీడ్చుకుంటూ తన ఇంటికి బయలుదేరాడు. కాని మధ్య దారిలో అతనికి ఒక వాగు ఒడ్డున కాస్సేపు కూర్చోవాలని



పించింది. "రేపెలాగూ చస్తున్నాను గనక, ఇవాళ ఒక్క సుఖమైనా అనుభవిస్తాను. వార్ర లో పెద్ద చేపను పట్టి, నాకు కావలసినట్టు భార్య చేత వండించుకు తింటాను," అను కుని పిపీదొర బొడ్డులో నుంచి చేపలు పట్టే గాలం పైకి తీసి, నీటిలో వేశాడు.

కొంతసేపటికి చేప పడింది. పైకి తీసి చూస్తే అది ఒక పెద్ద తెల్ల చేప. పిపీదొర దాన్ని తీసుకుని ఇంటికి వెళ్ళేసరికి, ఇంటి వద్ద అతని భార్య లేదు. ఆమె వచ్చే లోపుగా తానే చేపను శుభ్రం చేతామనుకుని అతను దాన్ని కత్తితో కోసి, ఆనందంతో, "ఉంగరం! రాజు గారి ఉంగరం!" అని కేకపెట్టాడు.

అతను అప్పటికప్పుడే రాజుగారి ఇంటికి పరుగు తీస్తూ, దారిలో కనిపించిన ప్రతివ్యక్తి తోనూ, "నా ఆయువు మూడి పోయిందే అనుకున్నాను, కాని బతికిపోయాను!" అని గట్టిగా అరిచి చెప్పాడు. అతను రాజుగారి ఇంటికి చేరేసరికి అతని వెంట ఒక పెద్ద మూక తయారయింది.

"బయట ఏమిటా కోలాహలం?" అని రాజు తన నౌకర్లను అడిగాడు.

అంతలోనే పిపీదొర తన మిత్రులతో సహా లోపలికి వచ్చి, రాజుతో, "ఇదుగో మీ ఉంగరం. నా మరణదండనను మీరు రద్దుచెయ్యవచ్చు," అన్నాడు.

రాజు మరణదండనను రద్దు చెయ్యక తప్పలేదు. అదీగాక, తన చేతికి తిరిగి వచ్చిన ఉంగరం మళ్ళీ పిపీదొర వద్దకు ఎలా వెళ్ళిందో, ఏ మాయశక్తులు పులిదొరకు సహాయపడుతున్నాయో రాజు ఊహించలేకపోయాడు. అయినా తిరిగి పిపీదొరకు అపకారం చేసే ప్రయత్నం ఏమీ చెయ్యలేదు.

నిజానికి జరిగినదేమంటే, పిపీదొర భార్య తనకు ఉంగరం తెచ్చి ఇయ్యగానే రాజు దాన్ని తన తల దగ్గిర ఉండే పెట్టె మీద ఉంచాడు. ఆ రాత్రి ఒక ఎలుక పెట్టె మీదుగా పరిగెట్టుతూ, ఉంగరాన్ని నీళ్ళ కుండలోకి తోసింది. మర్నాడు రాజుగారి నౌకరు అలవాటు ప్రకారం ఆ కుండలోని నీళ్ళు వార్రలో పారబోసి కొత్త నీరు పట్టుకుపోయాడు. రాజుకు ఇవేమీ తెలియనందున, తన ఉంగరం తిరిగి పిపీదొరకు ఎలా దొరికినదీ ఊహించలేకపోయాడు.



సుప్రసిద్ధం కాని సుందర ప్రదేశాలు:

చెట్టినాడు వారసత్వం

తమిళనాడు దక్షిణ ప్రాంతంలోని చెట్టియార్లను (నగరత్తార్) మామూలుగా 'నాట్టుకోట్టయ్' చెట్టియార్లు అని పిలుస్తారు. ఈ చెట్టియార్లు నిర్మించిన భవనాల్లాంటి గృహాలు స్థానిక ప్రజల కళ్ళకు బ్రహ్మాండమైన కోటల్లా కనిపించేవి. అందు వల్ల వాటిని అబ్బురంతో 'నాట్టుకోట్టయ్' (పల్లెటూరి కోటలు) అని పిలవడం ప్రారంభించారు. ఒకే ఇంటికి వెయ్యి గవాక్షాలు ఉన్నాయంటే వాటి వైభవం ఊహించలేని విషయమే మరి. అలాంటి పెద్ద గృహాన్ని ఒకదాన్ని చెట్టినాడుకు రాజధానిగా వెలసిన 'కారైక్కుడి'లో ఇప్పటికీ చూడవచ్చు. ఆ గృహాన్ని 1912లో నిర్మించారు. ఇటలీ నుంచి తెప్పించిన టైల్స్, బర్మా (మయన్మార్) నుంచి తెప్పించిన టేకు కలపను ఉపయోగించారు. ఈ గృహాల నిర్మాణంలో స్థానికంగా లభించే వస్తుసామగ్రిని విస్తృతంగా ఉపయోగించి స్థానికుల నైపుణ్యాన్ని కూడా బాగా ప్రోత్సహించారు. ఉదాహరణకు చెప్పాలంటే దాపులనున్న అత్తానగుడి గ్రామంలో చేత్తో తయారు చేసిన పెంకులను గచ్చునేలకు ఉపయోగించారు. ఇసుక, సిమెంట్, రంగు పదార్థాలు, నీళ్ళు మొదలైనవాటి మిశ్రమంతో ఆ టైల్స్‌ను తయారు చేసేవారు. పాదరక్షలు లేకుండా ఆ నేలపై నడుస్తుంటే, ఇప్పుడు కూడా చాలా చల్లగా ఉంటోంది. గృహాల గోడలు కూడా చల్లగా ఉంటాయి. కోడిగుడ్డు పెంకు, తెల్లసొన, సున్నం, బెల్లం, కరక్కాయ మొదలైనవాటి ప్రత్యేక మిశ్రమంతో గోడలపైన పూసి చేయడంతో గోడలు నున్నగా, చల్లగా ఉంటున్నాయి. గృహాలకు మధ్య భాగంలో వున్న విశాలమైన నడవాలు, లోపలి గదులకు గాలి చక్కగా వీచడానికి దోహదం చేస్తాయి. ద్వారబంధాలు, తలుపులపై నిశితమైన చెక్కడపు పనులతో కనులవిందు చేస్తాయి.

నిజాయితీకీ, త్వరిత లావాదేవీలకూ పేరుపొందిన సంపన్నులైన చెట్టియార్లు వర్తక వాణిజ్యాలు, బ్యాంకులు నైపుణ్యంతో నడుపుతున్నారు. విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు.

చెట్టినాడు వారసత్వానికి సంబంధించిన ఇలాంటి విశిష్టమైన పలు అంశాలు ఇటీవల జర్మనీలో జరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో ప్రదర్శింపబడ్డాయి. ఆ ప్రదర్శన తమిళనాడు పర్యాటక శాఖకు బహుమతిని తెచ్చిపెట్టింది.



24

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

తిరుగుబాటుదారుల నాయకుడు వసంతుడు జయానంద ముని సలహాల కోసం ఆశ్రమానికి వెళ్ళాడు. ముని అతనికి జయనగర్‌లో వున్న కనకదుర్గ స్వర్ణ విగ్రహం గురించీ, సుఖదేవుడి కుమార్తె సుకన్యను వీరసింహుడి బారి నుంచి రక్షించుకోవడంలో ఆర్య చేసిన సాయం గురించీ చెప్పాడు. వీరసింహుడి దురాగతాలను అంతం చేయడానికి సిద్ధంకావాలని ముని వసంతుణ్ణి ఆదేశించాడు.

చిత్రాలు:
గాంధి అయ్య

వసంతుడు బయలుదేరబోతూండగా జయానందముని అతన్ని వెనక్కు పిలిచాడు.

మరింతమంది యువకులను కూడగట్టు కోవడానికి నీకు ధనం కావలసివస్తుంది కదా?

అవును, మునివర్యా! అయినా, నేను నా ప్రజలనుంచి విరాళాలు వసూలు చేయలేను కదా! మరి, ఎవరిసాయం కోరగలను?

ఆ సంగతి నాకు తెలుసు. ఈ విషయంలో కనకదుర్గ మాతే నీకు సాయపడగలదు.

శాంతిపురి మధ్యనే నిధినిక్షేపాలు దాగి ఉన్నాయి.

గురువర్యా! నిధులు శాంతిపురిలోనే ఉన్నప్పుడు వాటిని ఇంతవరకు వీరసింహుడి మనుషులు ఎందుకు చేజిక్కించుకోలేదు?

పవిత్రమైన నిధినిక్షేపాలు హక్కుదారులకు మాత్రమే సంప్రాప్తమవుతాయి.


పాత ఖజానా శిథిలాలను నువ్వు చూశావుకదా? ఆ ఖజానాలోని ఒక గదిలో నీకు నిధులు లభించగలవు.

నీతో ఆర్యను వెంటబెట్టుకుని వెళ్ళు.


నేను వెళ్ళి వాటిని వెతుకుతాను.

వసంతుడు ఆశ్రమం నుంచి బయలుదేరాడు.

నేను సాయంకాలం వెళ్ళి అతన్ని కలుసుకుంటాను.


అక్కడ శాంతిపురిలో వీరసింహుడికి అశాంతితో నిద్ర కరువయింది.
యువరాజు ఆర్య ఎవడై ఉంటాడు? శాంతిదేవుడు మరణించాడు. ఆయన రాణీ, శిశువుగా ఉన్న కుమారుడూ ఎప్పుడో కనిపించకుండా పోయారు. అమృతపురి రాజుకు సంతానం లేదు. మరి... వీడెవడు...?


ఒకనాటి ఉదయం...
ప్రభూ, గూఢచారుల నాయకుడు వచ్చాడు.
లోపలికి పంపించు.



యువరాజు ఆర్య ఎవడో కనుగొన్నావా?
లేదు ప్రభూ. అయితే, వేరొక సమాచారం తెచ్చాను.


పాత ఖజానా శిథిలాల వద్ద కొందరు సన్యాసులు రావడం చూశాను. వాళ్ళు తిరుగుబాటుదారుల్లా కనిపించడంలేదు. అయితే...
మరి వాళ్ళెవరు?


తలదాచుకోవడానికి వచ్చినట్టు చెప్పారు. అయితే, వాళ్ళు అక్కడికి ప్రతిరోజూ వస్తున్నారు.
వాళ్ళ నుంచి ప్రమాదం రాదనుకుంటాను. ఎందుకైనా ఒక కంట కనిపెట్టి ఉండడం మంచిది.


సేనాధిపతిని వెంటనే ఇక్కడికి రమ్మను.
చిత్తం, ప్రభూ!


సేనాధిపతీ, పురాతన ఖజానా శిథిలాలను పరిశీలించడానికి మనం ఇంతవరకు వెళ్ళలేదు.
ఈ రాత్రికి వెళదామా ప్రభూ!


చీకటి అలముకున్న ఆనాటి రాత్రి, రెండు గుర్రాలపై పడమర దిశగా బయలుదేరారు.

వీరసింహుడూ, సేనాధిపతీ శిథిలభవనాన్ని ఒకసారి చుట్టివచ్చారు. భవనం వెనకవైపు గదికి తాళం వేసి ఉండడం గమనించారు.



సేనాధిపతి తాళం పగలగొట్టాడు. లోపలి గదులు ఖాళీగా ఉన్నాయి.



ఆ పక్కనున్న గదిలోకి, కొద్దిగా తెరిచిన గవాక్షం గుండా వెన్నెల ప్రసరిస్తోంది. ఆ వెన్నెల వెలుగులో స్వర్ణాభరణాలు తళతళలాడుతూ కనిపించాయి.




హఠాత్తుగా విచిత్ర శబ్దం వినిపించడంతో భయంకర వాతావరణం ఆవరించింది.







-(ఇంకావుంది)



గోల్ గుంబజ్

ముంబై నగరానికి సుమారు 300 మైళ్ళ దూరాన ఆగ్నేయ దిశగా ఉన్న బీజాపూర్ 16వ శతాబ్దంలో ముస్లిం రాజులకు రాజధానిగా ఉండేది. బీజాపూర్‌ను స్వతంత్ర రాజ్యంగా వ్యవస్థాపించినవాడు యూసుఫ్ ఆదిలషా అనే సుల్తాను.

ఇక్కడ ఉన్న కట్టడాలలో జగద్విఖ్యాతిగన్న కట్టడం గోల్ గుంబజ్. ఇది సుల్తాను మహమ్మద్ ఆదిలషా సమాధి. దీని నిర్మాణం 1626లో ప్రారంభమై, ముప్పైయేళ్ళ తరవాత 1656లో పూర్తయింది.

ఇది నలుచదురమైన కట్టడం. ఏవైపు చూసినా 600 అడుగులు నిడివిగల దిమ్మపై ఈ కట్టడం కట్టబడింది. ఈ దిమ్మ నాలుగు కోణాలలోనూ నాలుగు బురుజులు నిర్మించబడి ఉన్నాయి. అవి ఏడేసి అంతస్థులు కలవి.

కట్టడం లోపలి భాగంలో విశాలమైన నలుచదురపు మంటపం ఉన్నది. ఇది 135 అడుగుల పొడవూ, 135 అడుగుల వెడల్పూ కలిగి ఉన్నది. ఈ మంటపానికి ఎగువగా ఒక పెద్ద గుమ్మటం (డోమ్) ఉన్నది. ప్రపంచంలో మరెక్కడా ఇంత పెద్ద గుమ్మటం లేదని చెబుతారు. ఈ గుమ్మటం వ్యాసం 124 అడుగులు. ఇది మంటపానికి 178 అడుగుల ఎత్తున ఉన్నది. బయటి నుంచి చూసినట్లయితే ఈ గుమ్మటం ఎత్తు 198 అడుగులు.

ఇది కాకుండా బీజాపూరులో అనేకమైన ప్రఖ్యాత శిథిలాలున్నాయి.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

వలయాలు-వివరాలు



చెట్టు బోదెలో వలయాలు ఏర్పడి ఉండడం మీరు చూసి ఉంటారు. ఆ వలయాలను అధ్యయనం చేసే విభాగాన్ని ఆంగ్లంలో 'డెండ్రోక్రోనోలజీ' అని అంటారు.

ఈ వలయాలు చెట్టును గురించిన అనేక ఆసక్తికరమైన విషయాలను తెలియచేస్తాయి. ముఖ్యంగా చెట్టు వయసు, వాతావరణం కారణంగా చెట్టులో వచ్చిన మార్పులు మొదలైన వాటిని ఈ వలయాలను అధ్యయనం చేయడం ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చు.

చెట్టుకు ఏమాత్రం హాని కలిగించకుండా, చెట్టు బోదెలోని వలయాలను పరిశీలించే పద్ధతిని విజ్ఞాన వేత్తలు రూపొందించారు. దీనిని 'కోరింగ్' అని అంటారు. పరిశోధనకు ముఖ్యమైన 'కోర్‌శాంపిల్'ను పొందడానికి విజ్ఞాన వేత్తలు చెట్టుబోదె మధ్యకు బోలుగా ఉన్న ఒక పరికరాన్ని పంపిస్తారు.

మన పరిసరాలు :

నీళ్ళవాపు!

పిల్లలకు వానలో తడవడం అన్నా, నీళ్ళల్లో ఆడుకోవడం అన్నా మహా సరదా. వేసవిలో స్నానాల గది నుంచి ఓ పట్టాన బయటికి రారు. అది సరే, నీళ్ళల్లో ఎక్కువసేపు ఉన్నా, ఆడుకున్నా చేతివేళ్ళల్లో, కాలి వేళ్ళల్లో ముడతలు రావడం మీరు గమనించే ఉంటారు. ఎందుకలా జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా?

మన శరీర చర్మానికి 'సెబమ్' అనే సహజ తైలం పొర ఉంటుంది. మనం ఎక్కువసేపు నీళ్ళల్లోనే ఉండడం వల్ల ఈ తైలం కరిగిపోతుంది. దాంతో 'ఆస్మోసిస్' అంటే ద్రవాభిసరణ అనే ప్రక్రియ ద్వారా శరీరంలోకి నీళ్ళు ప్రవేశిస్తాయి.

అలా శరీరంలోకి నీళ్ళు చేరిన చోటల్లా ఉబ్బెత్తుగా వాచినట్టు కనిపిస్తుంది. మీ శరీరం ముడతలు ముడతలుగా ఎండిన ద్రాక్ష పండులా తయారవుతుంది. ఇది చాలా సహజమైనది. కొంత సేపటికి తగ్గిపోతుంది.



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

విమానంలో బ్లాక్ బాక్స్



విమాన ప్రమాదం ఎప్పుడు ఎక్కడ జరిగినా, దర్యాప్తు జరిపేవారు 'బ్లాక్ బాక్స్' కోసం అన్వేషిస్తున్నారని వింటూ ఉంటాం. చదువుతూ ఉంటాం. బ్లాక్ బాక్స్ అంటే ఏమిటో తెలుసా? విమాన ప్రమాదం వాటిల్లినందుకు గల కారణాలను కనుగొనడానికి ఈ బ్లాక్ బాక్స్ చాలా కీలకమైనదిగా భావించబడుతోంది.

విమానంలో రెండు బ్లాక్ బాక్సులు ఉంటాయి. అందులో ఒకటి విమానం నడిచే వేగం, వెళుతున్న దిశ, ఎగురుతున్న ఎత్తు, మొదలైన వాటిని నమోదు చేస్తుంది. రెండవది వెనక కాక్‌పీటలో అమర్చబడి ఉంటుంది. దీన్ని కాక్‌పీట వాయిస్ రికార్డర్(సీవీసీ) అంటారు. కాక్‌పీటలో జరిగే సంభాషణలను రికార్డు చేయడానికి ఇక్కడ చాలా పొడవైన టేప్ స్పూల్ ఉంటుంది. ఒక్కొక్క రికార్డింగ్ 30-45 నిమిషాలు వరకు ఉంటుంది.

విమాన శకలాల నుంచి సులభంగా కనుగొనడానికి వీలుగా ఈ రెండు పెట్టెలకు ప్రకాశవంతమైన పసుపు లేదా నారింజరంగు వేయబడి ఉంటుంది.

మన దేశం గురించి తెలుసుకుందాం

మనదేశం క్విజ్

1. మహారాజా జైసింగ్ నాలుగు జంతర్ మంతర్‌లను అంటే అంతరిక్ష గడియారాలను నిర్మించాడు. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసా?





2. మనదేశంలో బంగారం అత్యధికంగా ఏరాష్ట్రం నుంచి లభ్యమవుతున్నది?

3. మనదేశంలో ఒకే ఒక ప్రాంతంలో అగ్ని పర్వతాలు ఉన్నాయి. ఆ ప్రాంతం ఏది?





4. ఒక రాష్ట్రం పేరుకు అర్థం 'నూతన గృహం'. ఆ రాష్ట్రం ఏది?

(సమాధానాలు 70వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ

ఈ ఫొటోలకు ఒక్క మా టలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయ గలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



MAHANTESH C. MORABAD



NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలను కాంపీటీషన విభాగానికి పంపి ఈ నెల 25వ తేదీలోగా మా కు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు ఆగస్టు 2005 సంచికలో ప్రచు రిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహు మా నం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమా మ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600097.

అభినందనలు

ఏప్రిల్ నెల పోటీ ఫలితాలు

పాముల వెంకట నాగకుమార్ యాదవ్
C/o. పాము ల లక్ష్మీ నారాయ ణ
యా దవ బజార్,
నందిగామ - 521 185.
కృష్ణా జిల్లా (ఆం.ప్ర)





మొదటి ఫొటో : విజ్ఞానం కోసం విద్యాజ్యోతి!
రెండవ ఫొటో : వినోదం కోసం కళాదీప్తి!!

సమా ధానాలు :

1. రాజస్థాన, ఉ. ప్ర., మ . ప్ర., ఢిల్లీ
2. కర్ణాటక-కోలార్ గోల్డ్ ఫెల్డ్స
3. అండమా న& నికోబార్ దీవులు
4. సిక్కిం

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor: B. Viswanatha Reddi (Viswam)

పర్యావరణ పరిరక్షణ కోసం



"నాన్నా, రేపు మీరు ప్రాక్టీసు మ్యాచ చూడ్డానికి వస్తారా?" అని అడిగాడు ప్రకాష. వీణ మామయ్య సింజయ్ గారి అబ్బాయి ప్రకాష. ఆదివారం సెలవురోజు గనక, వీణ మామయ్య ఇంటికి వచ్చింది. సంజయ్ గారు ఒక ఎన్‌జీవోలో సేవకులు. "రాలేను, ప్రకాష్. రేపు నాకో ముఖ్యమైన పనివుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం దగ్గరపడుతున్నది కదా. అందువల్ల నగర మేయర్‌ను, ఇతర అధికారులను రేపు వెళ్ళి చూడాలి. ఫైనల్ మ్యాచకి తప్పకుండా వస్తాను," అన్నాడు సంజయ్.

"ప్రపంచ పర్యావరణ దినోత్సవమా? అదెప్పుడు, మామయ్యా?" అని అడిగింది వీణ.

"జూన 5వ తేదీ వీణా. అది ప్రజల కార్యక్రమం. ఆ రోజు సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు, ఊరేగింపులు, మొక్కలు నాటడం, శ్రమదానం చేయడం మొదలైన కార్యక్రమాలు ఉంటాయి. మరి, పర్యావరణ పరిరక్షణకు మేమేం చేస్తున్నామో?" అని అడిగాడు సంజయ్.

"కేవలం పాఠశాల విద్యార్థినిని. నేను చేయగలను మామయ్యా?" అని అడిగింది వీణ ఆశ్చర్యంగా.

"చాలా చేయవచ్చు. పర్యావరణాన్ని కలుషితం చేసే నాన్-బయో-డిగ్రేడబుల్ పదార్థంతో తయారయ్యే ప్లాస్టిక్ సంచులు, పళ్ళరసాలు వచ్చే టెట్రాప్యాక్స్ మొదలైన వాటిని ఉపయోగించడాన్ని మానేయవచ్చు. కాగితాలను అనవసరంగా వృథా చేయకుండా ఉండడం ద్వారా వాటి తయారీకోసం అడవులు నిర్మూలించబడడం తగ్గించవచ్చు. ప్రత్యేక సందర్భాలలో మొక్కలు నాటవచ్చు. ఈనాటి పిల్లలైన మీరే రేపటి పౌరులు. ఈ ప్రపంచమే మీ చేతుల్లో ఉంది. బాగా ఆలోచించి చూడు. స్వచ్ఛమైన ప్రపంచాన్ని మీ పిల్లలకు అప్పగించవలసిన గురుతర బాధ్యత మీకున్నది కదా?" అన్నాడు సంజయ్.

"తప్పకుండా మేము మామయ్యా. పర్యావరణం స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా కొనసాగడానికి మావంతు కృషిని తప్పక చేస్తాం," అన్నది వీణ ఎంతో ఉత్సాహంగా.

CHANDAMAMA (TELUGU) JUNE 2005
REGD NO. TN/PMG(CCR)-590/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO.1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO.373/03-05 FOREIGN - WPP NO.374/03-05